జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

విజయవాడ నగరంలో
రాఘవయ్య పార్క్ వద్ద గల
మన ఆఫీస్ లో
స్నేహా గ్రూప్ సభ్యులకు
సమావేశాలు
నిర్వహించుకునేందుకు
40 మంది వరకు
అవకాశం కల్పించబడును
వివరాలకు ఈ క్రింది నెంబర్లలో సంప్రదించగలరు
9000621111, 9440137451

సంపుటి 15 సంచిక 266 విశాఖపట్నం | శనివారం 11 జూన్ 2022 | 8 పేజీలు | వెల : 5.00

# కమలంలో ముసలం..

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తిరుగులేని నాయకుడు, ఎనిమిదేళ్ళ పాలన తర్వాత కూడా దేశంలో మోడీకి సరి జోడీ మరొకరు కనిపించడం లేదు. ఇది చాలా మందిలో ఉన్న ప్రస్తుతఅభిప్రాయం. అలాగే, పార్టీలో ప్రభుత్వంలో అయన మాటకు ఎదురుండదు. అటు పార్టీలో, ఇటు ప్రభుత్వంలో మోడీ, షా జోడీదే హావా. ఆ ఇద్దరు ఏ నిర్ణయం తీసుకుంటే, అదే ఫైనల్.. నిజమే, కొంచెం అతిశయోక్తిగా అనిపించినా ఇదే నిజం. ముఖ్యంగా, 2019లో రెండవ సారి, 303 మంది సభ్యుల సొంత సంఖ్యాబలంతో అధికారంలోకి వచ్చిన తర్వాత, పార్టీలో, ప్రభుత్వంలో ఆ ఇద్దరే హీరోలు .. మిగిలిన అందరూ జీరోలు, అనే అభిప్రాయం మరింతగా బలపడింది. బీజేపీ అంటే మోడీ, బీజేపీ అంటే అమిత్ షా, ప్రభుత్వంలోనూ ఆ ఇద్దరు చెప్పిందే వేదం, ఎంత మంది సీనియర్ మంత్రులు ఉన్నా, ఆ ఇద్దరు చేసిందే శాసనం, అనే ఒక బలమైన పర్సెప్షన్ అయితే ఏర్పడింది. సహజంగానే అది సీనియర్లలో అసంతృప్తిని రగిల్చింది. నిజమే ఒకప్పుడు, కాంగ్రెస్ లో ఇందిరా గాంధీ ఇలాగే, ఓ వెలుగు వెలిగారు 1969లో సీనియర్ నాయకులు అందరినీ పక్కకు నెట్టి, ఇందిరాగాంధీ పార్టీని రెండు ముక్కలు చేశారు. అయినా 1971 లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో, ఇందిరా గాంధీ, 353 సీట్లతో తిరుగులేని శక్తిగా, ఎదురు లేని నాయకురాలుగా నిలిచారు. ఈ నేపథ్యంలోనే పార్టీ నాయకుడు దేవకాంత్ బారువా ఇందిరా గాంధీని పొగడ్తలతో ముంచెత్తారు. ఏకంగా, 'ఇందిరానే ఇండియా, ఇండియానే ఇందిరా' అని ఆమెను ఆకాశానికి ఎత్తేశారు. ఇప్పుడు, మోడీ షా జోడీ కూడా అలానే పార్టీని, ప్రభుత్వాన్ని తమ గుప్పిటలో పెట్టుకుని చక్రం తిప్పుతున్నారు. అయితే, ఇప్పుడు ఇటు పార్టీలో, అటు ప్రభుత్వంలో కూడా, మోడీ షా జోడీకి ప్రతిఘటన మొదలైందని తెలుస్తోంది. నిరసన సెగ ఆ ఇద్దరినీ గట్టిగా తాకుతోందని, పార్టీ వర్గాల్లో ప్రముఖంగా వినిపిస్తోంది. అది కూడా నాగపూర్ సెగ అంటున్నారు. పార్టీ సర్వోన్నత విధాన నిర్ణాయక కమిటీ, పార్లమెంటరీ బోర్డును నిర్వీర్యం చేసి, ముఖ్యమంత్రుల నియామకం వంటి కీలక నిర్ణయాలను ఆ ఇద్దరే, (మోడీ, షా జోడీ) తీసుకోవడం, ఏమిటనే ప్రశ్న ప్రముఖంగా వినిపిస్తోంది. అదే విధంగా, పార్టీతో సంఘ్ పరివార్ సంస్థలతో సంప్రదించకుండా, హిదుత్వ వాదానికి కట్టుబడిన, పార్టీ అధికార ప్రతి నిధి నూపూర్ 'ను సస్పెండ్ చేయడం వంటి నిర్ణయాలు నాగపూర్ కు రుచించడం లేదని అంటున్నారు. ఈ నేపథ్యంలో, పార్టీ సీనియర్ నాయకుడొకరు, గడచిన రెండు సంవత్సరాలలో, పార్లమెంటరీ బోర్డు ఒక్కసారి కూడా సమావేశం కాలేదు, అయినా, నాలుగైదు రాష్ట్రాలలో ముఖ్యమం త్రులను మార్చారు. ఇటీవల ఎన్నికలు జరిగిన (మిగతా 2లో..)

# ప్రొఫెషనలిజం ద్వారా ఆదాయాలు పెంచండి..

## రెవెన్యూ ఎర్నింగ్ శాఖలపై సమీక్షలో సీఎం జగన్



తాడేపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెవెన్యూ ఎర్నింగ్ శాఖలపై శుక్రవారం సమీక్ష చేపట్టారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి.. పలువురు మంత్రులు, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.సీఎం జగన్ అధ్యక్షతన జరిగిన రెవెన్యూ ఎర్నింగ్ శాఖలపై రివ్యూ మీటింగ్‌లో.. వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, రిజిస్ట్రేషన్స్, రవాణా, భూగర్భగనులు, అటవీ తదితర శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా.. శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు సీఎం జగన్. అదే సమయంలో ఆదేశాలు, కీలక సూచనలతో పాటు ప్రొఫెషనలిజం ద్వారా ఆదాయాలు పెంచుకోవాలని అధికారులకు సూచించారాయన. ఓటీఎస్ పథకం కింద లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్లను వేగంగా పూర్తిచేయాలని సీఎం జగన్ ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు.

టిడ్కోకు సంబంధించి కూడా రిజిస్ట్రేషన్లను పూర్తిచేయాలి.

గ్రామ, వార్డు సచివాలయాల్లోకి రిజిస్ట్రేషన్ సేవలు అందుబాటులోకి తీసుకు వచ్చాక.. సిబ్బందికి, ఆపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ఎలాంటి సేవలు పొందవచ్చు అనే దానిపైనా అవగాహన కల్పించాలి. కేవలం ఆస్తుల రిజిస్ట్రేషనే కాకుండా.. రిజిస్ట్రేషన్ పరంగా అందించే ఇతర సేవలపైన కూడా పూర్తిస్థాయి సమాచారం, అవగాహన కల్పించాలి.

రిజిస్ట్రేషన్ ప్రక్రియతో న్యాయపరంగా ఎలాంటి హక్కులు వస్తాయి, ఎలాంటి భద్రత వస్తుందన్న విషయాలను తెలియజేయాలి.

అక్టోబరు 2న తొలివిడతగా.. గ్రామాల్లో శాశ్వత భూ హక్కు, భూ రక్ష పత్రాలతో పాటు సంబంధిత సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవలు అందించడానికి చర్యలు తీసుకోవాలి అని సీఎం జగన్ ఆదేశించారు.

ఈ సందర్భంగా అధికారులు.. ఇప్పటికే 650 గ్రామాల్లో జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పత్రాలతో పాటు రిజిస్ట్రేషన్ సేవలు అందించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు, ఈ గ్రామాల సంఖ్యను పెంచడానికి చర్యలు చేపట్టినట్లు అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు. అంతేకాదు.. 14వేలమంది (మిగతా 2లో..)

# డాలర్‌తో పని లేదు..

## ఇక రూపీతోనే చూసుకుందామా..

## రూపీలో వాణిజ్యంపై భారత్, ఇరాన్ కసరత్తు



ముంబై: ఇరు దేశాల మధ్య వాణిజ్య లావాదేవీలను రూపాయి మారకం లో లేదా వస్తు మార్పిడి రూపంలో నిర్వహించే అవకాశాలను భారత్, ఇరాన్ పరిశీలించాయి. అలాగే, నిర్దిష్ట బ్యాంకింగ్ వ్యవస్థను కూడా ఏర్పాటు చేసే అంశంపైనా చర్చించాయి. మూడు రోజుల పాటు భారత పర్యటనకు వచ్చిన ఇరాన్ విదేశాంగ మంత్రి హొసేన్ అమిర్-అబ్దుల్లాహియాన్ ఈ విషయాలు తెలిపారు. భారత్ తోడ్పాటుతో అభివృద్ధి చేస్తున్న చాబహార్ పోర్టు లో పెట్టుబడులను పెంచే అంశం కూడా విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్ జై శంకర్‌తో భేటీలో చర్చకు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. అమెరికా ఏకపక్షంగా ఆంక్షలు విధించినప్పటికీ భారత్, ఇరాన్‌లకు పుష్కలమైన వ్యాపార అవకాశాలు ఉన్నాయని గురువారం వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న సందర్భంగా హొసేన్ తెలిపారు.

# కొత్తగా ఐపీఎస్‌ల కేటాయింపు..



ఢిల్లీ :తెలంగాణ రాష్ట్రానికి ఐదుగురు కొత్త ఐపీఎస్ ఆఫీసర్లను కేంద్రం కేటాయించింది. 2020 బ్యాచ్‌కు చెందిన మొత్తం 200 మంది ఐపీఎస్‌లలో తెలంగాణకు ఐదుగురు, ఆంధ్రప్రదేశ్‌కు నలుగురు చొప్పున కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2021 నవంబర్ నాటికి ఉన్న ఖాళీల ఆధారంగా ఈ మేరకు కేటాయింపులు చేసింది. అయితే.. తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన ఐదుగురు ఐపీఎస్ అధికారుల్లో అవినాశ్‌కుమార్(బిహార్), కాజల్ (ఉత్తరప్రదేశ్), కంకణాల రాహూల్‌రెడ్డి (తెలంగాణ), శివం ఉపాధ్యాయ (అసోం), సరుకొంటి శేషాద్రిణి రెడ్డి (తెలంగాణ) ఉన్నారు. అదేవిధంగా ఏపీ కేడర్‌కు కేటాయించిన వారిలో వర్షిత ఆడెపు (ఒడిశా), బి ఆదిత్య (రాజస్థాన్), అభిషేక్ అందాసు (రాజస్థాన్), కోటా కిరణ్‌కుమార్ (బిహార్), చిలుముల రజనీకాంత్ (మహారాష్ట్ర) ఉన్నారు.

# హింసాత్మకంగా మారిన నిరసనలు..

## రాజధానిలో కర్ఫ్యూ విధింపు




జార్ఖండ్ : మహ్మద్ ప్రవక్తపై బీజేపీ బహిష్కృత నేత నూపుర్ శర్మ, నవీన్ జిందాల్ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బీజేపీకి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ముస్లిం సంఘాలు నిరసనలకు దిగాయి. పలు రాష్ట్రాల్లో శుక్రవారం మసీద్‌లో నమాజ్ ముగిసిన వెంటనే నిరసనకారులు ఆందోళనలకు దిగారు. కాగా, ముస్లింల ఆందోళనల్లో హింసాత్మక ఘటన చోటుచేసుకున్నాయి. జార్ఖండ్‌లో నిరసనకారులు.. పోలీసులపైకి రాళ్లు రువ్వారు. దీంతో, పోలీసులు (మిగతా 2లో..)

# ఆయుష్మాన్ భారత్ పథకంపై ప్రజలకు వివరించాలి: కేంద్ర మంత్రి డా.భారతి ప్రవీణ్




ఢిల్లీ : కేంద్ర ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ ఎన్టీఆర్ జిల్లాలో పర్యటించారు. ఉదయం బీజేపీ ఎన్టీఆర్ జిల్లా పదాదికారులతో కేంద్ర మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రజలకు చేరనియ్యకుండా, ఆరోగ్యశ్రీ పేరుతో మోసం చేస్తుందన్నారు. ఈ విషయాన్ని ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్ళి ప్రజలను చైతన్య పరచాలన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకంలో 5 లక్షల జీవిత భీమా పథకం ఉంటే, ఆరోగ్య శ్రీ ద్వారా జీవితభీమా సౌకర్యం లేదన్నారు. ఆరోగ్యశ్రీ లో కేవలం 150000 (ఒక లక్ష యాభై వేలు) వరకే వైద్యం చేయించుకోవడానికి అవకాశముందన్నారు. తాను ప్రతి 3 నెలలకు ఒకసారి ఈ జిల్లాకు పర్యటనకు వస్తానని, కార్యకర్తలకు అండగా ఉంటానని, ఉన్న సమస్యలు పార్టీ కార్యాలయంలో గ్రీవియన్స్ బాక్స్ ఏర్పాటు చేసి తన దృష్టికి తేవాలని జిల్లా అధ్యక్షులు బబ్బూరి శ్రీరామ్ కు ఆదేశించారు.. నరేంద్ర మోడీ దేశంలో ఉన్న (మిగతా 2లో..)

# వైసీపీ మూడేళ్ల పాలనలో రాష్ట్రం వల్లకాడు: చంద్రబాబు



ఢిల్లీ :మూడేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని వల్లకాడు చేశారని తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. మూడేళ్ల వైసీపీ పాలనలో హత్యలు, అరాచకాలపై టిడిపి ప్రచురించిన పుస్తకాన్ని ఆ పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. వైసీపీ దమనకాండపై ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను చంద్రబాబు, టీడీపీ నేతలు తిలకించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ వేధింపులు, హింసతో ప్రజలను, రాజకీయ పార్టీ నేతలను భయపెడుతున్నారన్నారు. మూడేళ్ల పాలనలో 60 మంది టిడిపి ప్రజా ప్రతినిధులపై కేసులు పెట్టారన్నారు. గ్రామ స్థాయి లో 4 వేల మందిపై కేసులు పెట్టారన్నారు. ఆరుగురు మాజీ ఎమ్మెల్యేలను జైలుకు పంపారన్నారు. నాతో సహా పార్టీలో టీడీపీ నేతలు అందరిపైనా కేసులు పెట్టారన్నారు. దళితులు, గిరిజనులు, బిసి, మైనారిటీలపై హత్యాకాండ జరుగుతోందన్నారు. రాష్ట్రంలో కోవిడ్ ను సరిగా ఎదుర్కోని కారణంగా 88 వేల మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. రాష్ట్రంలో 2552 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు.రాష్ట్రంలో 37 మంది టిడిపి కార్యకర్తలను పొట్టన పెట్టుకున్నారు. ఇందులో 24 మంది బిసి నేతలు ఉన్నారన్నారు. (మిగతా 2లో..)

ప్రజా సమస్యలను మీడియా ద్వారా
ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా
ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294
నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని
గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో
మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేడ్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేడ్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని
(Master Key) సాధిద్దాం
వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484

## వైసీపీ మూడేళ్ల పాలనలో రాష్ట్రం వల్లకాడు: చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

డిజిపి మారినా రాష్ట్రంలో పోలీసు శాఖలో మార్పు రాలేదన్నారు. పోలీసులు ఇప్పటికైనా మారకపోతే మార్చే శక్తి ప్రజలకు ఉందన్నారు. ఒక్క మాచర్లలో ఐదుగురిని చంపేస్తేనలుగురు యాదవ వర్గం వారేనన్నారు. మాచర్లలో జల్లయ్యను చంపితే మా నేతలు వెళ్లకూడదా .పోలీసులు మా హక్కులు ఎలా ఉల్లంఘిస్తారని ప్రశ్నించారు. అనంతబాబు అనే ఎమ్మెల్సీ డ్రైవర్ ను చంపేసి డెడ్ బాడీ ఇంటి దగ్గరకు తెచ్చిపడేస్తాడా.. ప్రజా సంఘాలు, టిడిపి నేతలు ఆందోళన చేస్తే తప్ప ఎమ్మెల్సీని అరెస్టు చెయ్యరా అని చంద్రబాబు ప్రశ్నించారు. వివేకా కేసులో ఉన్న శ్రీనివాస రెడ్డి, గంగిరెడ్డి, గంగాధర్ రెడ్డి మరణాలకు కారణం ఏంటని ప్రశ్నించారు. డ్రైవర్ దస్తగిరి తనను చంపేస్తాను అని బెదిరిస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కడప నుంచి వెళ్లిపోకపోతే బాంబులు వేస్తాం అని సిబిఐని బెదిరించారన్నారు. జగన్ పై ఉన్న అక్రమ ఆస్తుల కేసులు ఏమయ్యాయని ప్రశ్నించారు. 2 లక్షల మంది టెన్త్ విద్యార్థులు ఎందుకు ఫెయిల్ అయ్యారు%ౌా% 8 మంది టెన్త్ విద్యార్థుల మరణాలకు కారణం ఎవరని ప్రశ్నించారు. రాష్ట్రంలో సిఐడి ఎందుకు ఉంది ..41 ఎ నోటీసు ఇవ్వడానికి కాదన్నారు. ఎంపి రఘురామ కృష్ణం రాజును అరెస్టు చేసి తీవ్రంగా వేధిస్తారా అని ప్రశ్నించారు. ఏ2 విజయసాయి రెడ్డికి ఎవ్వరూ భయపడరు.. వస్తానంటే రమ్మనండి.. చూద్దాం అన్నారు. నేరస్తులకు నేరాలోచనలే వస్తాయని, ఎన్నిసార్లు వస్తారో రమ్మనండి చూద్దాం.. ఖబడ్దార్ చంద్రబాబు అన్నారు.

## ఆయుష్మాన్ భారత్ పథకంపై ప్రజలకు వివరించాలి: కేంద్ర మంత్రి డా.భారతి ప్రవీణ్

(మొదటి పేజీ తరువాయి)

మొత్తం ప్రజలకు రెండు సార్లు కరోనా వ్యాక్సిన్ ఇవ్వడం ద్వారా దేశం నుండి కరోనాను తరిమేశారన్నారు. ఈసందర్భంగా ఎన్టీఆర్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు ధరణికోట వెంకట రమణ జగ్గయ్యపేట లో పొల్యూషన్ గురించి కేంద్ర మంత్రికి వివరించి వినతి పత్రం అందజేశారు. దానిపై స్పందించిన మంత్రి తప్పకుండా జరుగుతున్న పరిణామాలపై చర్యలు తీసుకుంటామని, మంత్రి స్వయంగా జగ్గయ్యపేటకు వచ్చి పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో సభాధ్యక్షులుగా జిల్లా అధ్యక్షులు బబ్బూరి శ్రీరామ్ వ్యవహరించగా, పాకా సత్యనారాయణ, పాతూరి నాగభూషణం, వామరాజు సత్య మూర్తి, మాగంటి సుధాకర్ యాదవ్, అడ్డూరి శ్రీరామ్, జిల్లా పదాధికారులు, మోర్చా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రొఫెషనలిజం ద్వారా ఆదాయాలు పెంచండి..

(మొదటి పేజీ తరువాయి)

గ్రామ, వార్డు సెక్రటరీలకు రిజిస్ట్రేషన్‌పై శిక్షణ కూడా అందిస్తున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో.. రిజిస్ట్రేషన్ సేవలు, భూ హక్కు-భూ రక్ష కింద పత్రాలు అందించే గ్రామాల సంఖ్యను పెంచడానికి ప్రయత్నించాలని సీఎం జగన్, అధికారులకు సూచించారు.

వెదురు పెంపకాన్ని ప్రోత్సహించండి: సీఎం జగన్

వెదురు పెంపకాన్ని ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని అటవీశాఖకు సీఎం జగన్ ఆదేశాలు జారీ చేశారు. అలాగే.. మైనర్ మినరల్‌కు సంబంధించి కార్యకలాపాలు నిర్వహించని క్వారీలు 2,700కుపైగా ఉన్నాయని, కార్యకలాపాలు తిరిగి ప్రారంభించాల్సిన అవసరం ఉందని అధికారులు వెల్లడించారు. ఈ అంశంపై దృష్టి సారించాలని, తద్వారానే ప్రభుత్వానికి ఆదాయాలు పెరుగుతాయని సీఎం జగన్ చెప్పారు. ఏపీఎండీసీ నిర్వహిస్తున్న సులియారీ బొగ్గు గనుల నుంచి ఉత్పత్తి ప్రారంభమైందని అధికారులు వెల్లడించారు. జెన్‌కో సహా.. రాష్ట్రంలోని పలు పరిశ్రమలకు దీని నుంచి బొగ్గు సరఫరా అయ్యేలా చూసుకోవాలని, దీనివల్ల జెన్‌కో ఆధ్వర్యంలోని విద్యుత్ ప్రాజెక్టులకు మేలు జరుగుతుందన్న సీఎం జగన్ తెలిపారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా బొగ్గు ధరలు మండిపోతున్న దృష్ట్యా.. ఈ బొగ్గును మన అవసరాలకు వినియోగించుకునేలా చూడాలని సీఎం జగన్ అధికారులతో చెప్పారు. దీనిపై కార్యాచరణ రూపొందించి తనకు నివేదించాలన్న సీఎం జగన్, తదుపరి కూడా బొగ్గుగనుల వేలం ప్రక్రియలో పాల్గొనడంపై దృష్టిపెట్టాలని అధికారులను ఆదేశించారు.సమీక్షలో వాణిజ్య పన్నుల శాఖ పునర్‌నిర్మాణానికి నిర్ణయం తీసుకున్నారు సీఎం జగన్. శాఖలో ప్రతి ఒక్కరి పాత్ర, బాధ్యతలపై స్పష్టతతో పాటు డాటా అనలిటిక్స్ విభాగం, లీగల్‌సెల్ కూడా ఏర్పాటు చేయబోతున్నారు. అలాగే.. బకాయిల వసూలుకు ఓటీఎస్ సదుపాయం కల్పించనున్నారు. జూన్‌కల్లా వాణిజ్య పన్నుల శాఖలో ఈ విభాగాల ఏర్పాటు జరగనుంది. వీటితో పాటు అక్రమ మద్యం తయారీ, అక్రమ మద్యం రవాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు సీఎం జగన్. ఈ సమీక్షా సమావేశానికి ఉపముఖ్యమంత్రి (ఎక్సైజ్ శాఖ) కె నారాయణ స్వామి, రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు, ఇంధన,అటవీ పర్యావరణ, భూగర్భగనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సీఎస్ సమీర్ శర్మ, అటవీ పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ స్పెషల్ సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్, రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్ రజత్ భార్గవ, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ జి సాయి ప్రసాద్, ఆర్థికశాఖ స్పెషల్ సీఎస్ ఎస్ ఎస్ రావత్, రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి ఎం టీ కృష్ణబాబు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గనులశాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు ఎన్ ప్రతీప్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## హింసాత్మకంగా మారిన నిరసనలు..

(మొదటి పేజీ తరువాయి)

వారిపై టియర్ గ్యాస్ ప్రయోగించారు. ఈ క్రమంలో పోలీసులతో పాటు నిరసనకారులు కూడా గాయపడ్డారు. దీంతో రాంచీలో కర్ఫ్యూ విధించారు. ప్రజలందరూ ఇళ్లలో నుంచి బయటకు రావద్దని హెచ్చరికలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో జార్ఖండ్ సీఎం హేమంత్ సోరేన్ మీడియాతో మాట్లాడుతూ.. నిరసనల గురించి సమాచారం అందింది. జార?ండ్ ప్రజలు ఎప్పుడూ చాలా సహనంతో ప్రశాంతంగా ఉంటారు. ప్రజలందరూ సంయమనం పాటించాలని ప్రతీ ఒక్కరికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఎవరూ భయపడాల్సిన అవసరంలేదని తెలిపారు. మరోవైపు.. ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌లో కూడా హింసాత్మక ఘటనలు జరిగాయి. నిరసనకారులు వాహనాలకు నిప్పంటించారు. అనంతరం పోలీసులపైకి రాళ్లు విసిరారు. దీంతో పోలీసులు నిరసనకారులపైకి టియర్ గ్యాస్ ప్రయోగించారు.

# పొన్నూరు స్నేహ మాక్స్ సొసైటీ జనరల్ బాడీ సమావేశం

### హాజరైన స్నేహ సంస్థల చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు




పొన్నూరు (ప్రజాపాలన ప్రతినిధి ) : అంబేద్కర్ చెప్పిన మాస్టర్ కీ సాధించి బహుజన రాజ్యాధికారం ఏర్పాటు చేయాలంటే మీడియా సహకారం కావాలని ఆనాడే అంబేద్కర్ చెప్పారని, అందరూ బహుజన ఛానల్ అయిన అంబేద్కర్ ఛానల్ కు కనీసం పదివేల రూపాయల విలువైన షేర్లను కొని మద్దతు ఇవ్వాలని బహుజనులకు పిలుపునిచ్చారు స్నేహ సంస్థల చైర్మన్ డాక్టర్.కటికల శివభాగ్యరావు IRS vrs. పొన్నూరు ,బాపట్ల, కర్లపాలెం, చెరుకుపల్లి పరిధిలోని స్నేహ సంస్థ ఇన్వెస్టర్స్,స్నేహ సంస్థ సభ్యులు, అంబేద్కర్ టీవీ డిపాజిటర్స్, అంబేద్కర్ అభిమానులతో పొన్నూరు పట్టణంలోని స్నేహ మ్యాక్స్ కార్యాలయములో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశములో స్నేహ గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్ చైర్మన్ మరియు పూలె అంబేద్కర్ రాజ్యాధికార సమితి (PARS )నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్య రావు ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్స్ స్టేట్ కో ఆర్డినేటర్ కె.రవికుమార్,ఎన్. అప్పారావు,కె..క్రాంతి కుమార, డాక్టర్.కాగిత వరప్రసాద్, జి.శ్రీనివాసరావు, గురజాల రమాశ్రీనివాసరావు,ఏ . వీరసేకర యాదవ్, చింతల. జూబిరాజ్,వై. భూపతిరావు, వై. ప్రతాప్, కె.ప్రకాష్ ,డాక్టర్.విజయ కుమార్ ,వంశీ,ప్రసాదబాబు, రమేష్ ,కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బహుజన ఛానల్‌లో బహుజనులే యజమానులు

### మండలానికొకరు చొప్పున యజమానులయ్యే అవకాశం కల్పిస్తున్న అంబేద్కర్ టివి...

హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ): బహుజనుల సమస్యలు ఇప్పటివరకు ఏ మీడియా చూపించలేదని, మీడియా ఉంటేనే బహుజన రాజ్యం సాధించగలమని ఆనాడే అంబేద్కర్ చెప్పాడని అన్నారు స్నేహ సంస్థల చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు IRS (VRS). పొన్నూరు లో జరిగిన సమావేశం లో ఆయన షేర్లు తీసుకున్న పలువురిని అభినందించారు.అంబేద్కర్ టీవీ ఛానల్లో ?10, 000/ చొప్పున షేర్స్ తీసుకున్నవారి వివరాలిలా ఉన్నాయి...



1 షైక్. కమార్జహా
2 ఎస్.వరప్రసాద్,
3 కె.విజయకుమార్,
4 యు.ఉగ్రహ నరసింహ. ...,

ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఒక మండలానికి ఓనర్ కావాలంటే 50 మందితో ఒక్కొక్కరూ కనీసం 10,000/-రూపాయలు అంతకంటే ఎక్కువ విలువ గలిగిన షేర్స్ కట్టించిన యెడల ,వారు ఆ మండలంలో వారికి ఇష్టం వచ్చిన వార్తలను టెలికాస్ట్ చేయించు కొవచ్చున్నారు.అలాగే వాటి ద్వారా వచ్చే ప్రకటనల మీద వచ్చే ఆదాయం మీద 50 % ఇవ్వబడునని డా.కటికల.శివభాగ్యరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్స్ స్టేట్ కో ఆర్డినేటర్ కె.రవికుమార్, నమ్మి అప్పారావు,ఏ. వీరసేకరయాదవ్,కె.క్రాంతి కుమార్, కాగిత వరప్రసాద్,జి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# శామ్‌సంగ్ సాల్వ్ ఫర్ టుమారో పోటీ

గుంటూరు, ప్రజాపాలన ప్రతినిధి : భారతదేశపు అత్యంత ప్రజాదరణ పొంది బ్రాండ్ శామ్‌సంగ్ సాల్వ్ ఫర్ టుమారో ఆరంభ ఎడిషన్ విడుదల చేసింది. యువత కోసం ప్రధానంగా ఉద్దేశించిన ఈ కొత్త జాతీయ విద్యా మరియు ఆవిష్కరణాత్మక పోటీ, భారతదేశపు ప్రతిభావంతులైన యువమేధావులను, ప్రజల జీవితాలలోను మరియు తమ చుట్టూ ఉన్న సమాజపు జీవితాలలో మార్పును తీసుకురాగల తమ విలక్షణమైన ఆలోచనలతో ముందుకు రావలసిందిగా ఆహ్వానిస్తోంది. భారతదేశంలో 16-22 సంవత్సరాల మధ్య వయసు యువతకు, ప్రపంచంలోని వాస్తవ సమస్యలను పరిష్కరించేందుకు వారి మనసుల్లో ఆలోచనలను ఆచరణలోకి తేవాలన్న లక్ష్యంతో శామ్‌సంగ్ వారికి మద్దతును అందజేస్తుంది. మొదటి ఏడాదిలో, సాల్వ్ ఫర్ టుమారో, భారతదేశంలో యునైటెడ్ నేషన్స్ దీర్ఘకాలం నిలవగల అభివృద్ధికి ప్రధాన లక్ష్యాలైన విద్య, పర్యావరణం, ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయ రంగాల్లో ఆలోచనలను ఆహ్వానిస్తోందని శామ్‌సంగ్ నైఋతి ఆసియా ప్రాంతం ప్రెసిడెంట్, సీఈవో కాన్ కాంగ్ పేర్కొన్నారు.

# కమలంలో ముసలం..

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్, గోవా, మణిపూర్ రాష్ట్రాలలో ఉన్న ముఖ్యమంత్రులనే కొనసాగించాలనే కీలక నిర్ణయాలు తీసుకున్నారు.ఈ నిర్ణయాలు ఎవరు తీసుకున్నారు? పార్లమెంటరీ బోర్డులో సభ్యులుగా ఉన్న అరుణ్ జైట్లీ, సుష్మ స్వరాజ్ చనిపోయారు. వెంకయ్య నాయుడు ఉప రాష్ట్రపతిగా ఎన్నికై రాజకీయ క్షేత్రం నుంచి తప్పుకున్నారు అలాగే గడచిన ఐదేళ్లలో ఇంకొన్ని ఖాళీలు కూడా ఏర్పడ్డాయి. బోర్డ్ సభ్యుల సంఖ్య ఇంచు మించుగా సగానికి తగ్గి పోయింది. ముఖ్యంగా ప్రశ్నించే వారు లేకుండా పోయారు. ఒక్క గడ్గరీ మినహా మరొకరు గొంతు వినిపించే పరిస్థితి లేదు. అయినా ఖాళీలు భర్తీ చేయలేదు. చివరకు పార్టీ రాజ్యాంగం అత్యున్నత నిర్ణాయక కమిటీగా పేర్కొన్న, పార్లమెంటరీ బోర్డును, కేవలం కాగితాలకు పరిమితం చేశారు, అంటూ ఆగ్రహం వ్యక్త పరిచారు.ఇదలా ఉంటే, ఇటీవల మూడో సారీ, మళ్ళీ నేనే, అంటూ ప్రధాని మోడీ ప్రకటించిన నేపథ్యంలో, పార్టీలో, సంఘ పరివార్' లో లుకలుకలు మొదలయ్యాయని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. నాగపూర్'కు ఫిర్యాదులు చేరాయి. కొందరు పార్టీ సీనియర్ నాయకులు, ఎంపీలు, పార్టీలో వ్యక్తీ ఆరాధన ఎక్కువవుతున్న తీరును, ఆ ఇద్దరు తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాల వలన పార్టీకి జరుగతున్న నష్టాన్ని నేరుగా ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ దృష్టికి తీసుకెళ్ళారని తెలుస్తోందని అంటున్నారు. ఆ ఇద్దరిని కట్టడి చేయక పోతే. 2024 ఎన్నికలలో పార్టీకి ఓటమి తప్పదని, సుమారు 150కి పైగా ఎంపీల సంతకాలతో కూడిన నివేదిక మోహన్ భగవత్'కు చేరిందని సమాచారం.ఇందులో ప్రధానంగా పెట్రోల్, డీజిల్ సహా నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, రైతులు, గ్రామీణ ప్రాంత ప్రజలు, వ్యవసాయ రంగం ఎదుర్కుంటున్న సమస్యలను పట్టించుకోక పోవడం వంటి కీలక అంశాలను ప్రస్తావించినట్లు తెలుస్తోంది. అలాగే, మిత్ర పక్షాలను, ముఖ్యంగా శివసేన వంటి మిత్ర పక్షాలను దూరం చేసుకోవడం, ఆ పార్టీ నేతలను వేధింపులకు గురిచేయడం, ప్రాంతీయ పార్టీలతో కయ్యానికి కలుదువ్వడం వంటి విషయాలను కూడా ఆర్ఎస్ఎస్ అధినేత దృష్టికి తీసుకువెళ్ళినట్లు సమాచారం. ఇటీవల ప్రధాని నరేంద్ర మోడీ, ఆర్ఎస్ఎస్ అధినేత ఆదేశాల మేరకు, సీనియర్ మంత్రులు, కీలక నేతలతో సమావేశ మయ్యారు. ఈ సమావేశంలో, సీనియర్ మంత్రులు రాజనాథ్ సింగ్, నితిన్ గడ్గరీ ప్రధాని మోడీ వ్యవహార శైలిని ప్రశ్నించడం తో పాటుగా తీరు మార్చుకోక పోతే, 2024 ఎన్నికలలో గట్టెక్కడం కష్టమని గట్టిగా హెచ్చరించారని తెలుస్తోంది. ఈ సందర్భంగా గడ్గరీ, ప్రధాని మోడీ మధ్య వాగ్వివాదం సైతం చోటు చేసుకుందని, ఆ సమయంలో మోడీ 'ఎన్నికలలో ఎలా గెలవాలో , ఎప్పుడు ఏ నిర్ణయం తీసుకోవాలో తనకు తెలుసునని, ఎవరూ చెప్పవలసిన అవసరం లేదని అసహనాన్ని ప్రదర్శించారు. అలాగే ఎంపీలు అందరూ తనతోనే ఉన్నారని అన్నారు,దీంతో గడ్గరీ 150 మంది ఎంపీలు సంతకాలతో నాగపూర్'కు పంపిన నివేదికను మోడీ ముందు పెట్టినట్లు సమాచారం.ఆ తర్వాతనే మోడీ, పెట్రోల్, డీజిల్'పై ఎక్సైజ్' డ్యూటీ భారీగా తగ్గించడం,ఎరువుల సబ్సిడీ పెంచడం వంటి నిర్ణయాలు తీసుకున్నారని తెలుస్తోంది. అలాగే, మిత్రపక్షాల విషయంలోనూ పునరాలోచన చేస్తునట్లు తెలుస్తోంది. అయితే, ముడో సారీ నేనే. అంటూ మోడీ చేసిన ప్రకటన సృష్టించిన ప్రకంపనలు అంత తేలిగ్గా చల్లారవని, ముఖ్యంగా ప్రధాని పదవిని ఆశిస్తున్న, ఆర్ఎస్ఎస్ ఆశీస్సులు ఉన్న గడ్గరీ, ఈసారి తాడో పేడో తేల్చుకునేందుకు సిద్ధమయ్యారని అంటున్నారు. అయితే, అదే సమయంలో మోడీ షా జోడీ వ్యూహాలను తక్కువగా అంచనా వేయలేమని, కమల దళంలో విరిసిన 'ముసలం' ఏమి చేస్తుందో, ఎటుగా సాగుతుందో చూడవలసిందే కానే చెప్పలేమని, పార్టీ నేతలు, పరిశీలకులు అంటున్నారు. అయితే, బీజేపీ అంతా బాగుందని, మోడీ షా జోడీకి తిరుగు లేదని, అనుకునే పరిస్థితి అయితే లేదని తాజా పరిణామాలు సూచిస్తున్నాయని, పార్టీ నాయకులే అంగీకరించడం ... ఈ కథకు కొసమెరుపు.

# పవన్ కళ్యాణ్ సేవాస్ఫూర్తిని ప్రతి ఒక్కరు అలవరచుకోవాలి

### జనసేన దర్శి నియోజకవర్గ ఇన్చార్జి బొటుకు.రమేష్‌బాబు

ఒంగోలు, జూన్ 10, ప్రజాపాలన : జనసేనాని పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తిని, ప్రతి ఒక్కరు అలవరచుకోవాలని,జనం కోసమే జనసేనాని తపన అని...,పదవులు ముఖ్యం కాదు.., ప్రజా సంక్షేమం.,వారి శ్రేయస్సే ముఖ్యమన్న లక్ష్యంతో, అనేక ఇబ్బందులను అధిగమిస్తూ, పార్టీ అధినేత జనసేనపార్టీ దర్శి నియోజకవర్గం ఇంచార్జ్ బొటుకు రమేష్‌బాబు జనసేన నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జనసేన పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన, జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కిట్స్‌పంపిణీ కార్యక్రమంలో భాగంగా, ప్రకాశంజిల్లా దర్శి నియోజకవర్గం,కురిచేడు మండలంలో, మండల కమిటీ అధ్యక్షులు మాదా వెంకటశేషయ్య అధ్యక్షతన,కురిచేడు మండల కార్యాలయంలో ప్రారంభించిన కార్యక్రమానికి, ముఖ్య అతిధిగా నియోజకవర్గ ఇంచార్జి బొటుకు రమేష్ బాబు హాజరయ్యారు. సభ్యత్వ నమోదులో పాల్గొన్న, వాలంటీర్స్ చేతులమీదుగా, కిట్స్‌పంపిణీ చేయించి, సభలో అధినేత పవన్‌కళ్యాణ్ మనోగతపుస్తకమును ఆవిష్కరించి, జనసైనికులకు చదివి వినిపించారు. తదనంతరం సభ్యత్వ కార్యక్రమములో పాల్గొన్న, పసుపులేటి చిరంజీవి, మాదా వెంకట శేషయ్య, వేమా శ్రీను మరియు పార్సెపు హనుమంతులను శాలువాతో ఘనంగా సన్మానించారు.వారికి అధినేత బహుకరించిన ప్రశంసాపత్రాన్ని, పార్టీ జెండాను అందచేశారు. క్రియా శీలక సభ్యులను ఉద్దేశించి,పార్టీ బలోపేతానికి ఇంటింటికి జనసేన సిద్ధాంతాలను తీసుకువెళ్ళవలసిందిగా దిశానిర్దేశం చేశారు. స్థానికసంస్థల ఎన్నికలలో పోటీచేశామని, సంస్థాగతంగా జనసేన పార్టీని నియోజకవర్గంలో కమిటీల నియామకం ద్వారా, బలోపేతం చేసుకున్నామని, ఎటువంటి భేషజాలకుపోకుండా, కలిసికట్టుగా జనసేనపార్టీని వచ్చేఎన్నికలలో, విజయపథంలో నడిపేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. క్రియాశీలకసభ్యులకు ప్రమాద భీమా కల్పించడం, అధినేత యొక్క ఆశయస్ఫూర్తిని తెలియచేస్తుందని, అటువంటి అధినేతకు తోడుగా వుండి, ఐక్యతతో జనసేనపార్టీ సిద్ధాంతాలను, ప్రజలలోకి తీసుకువెళ్లి విజయం



సాధిద్దామన్నారు.తదనంతరం ప్రమాదానికి గురై అస్వస్థతతో వున్న, మరొకవాలంటీర్ శెట్టిపల్లి బాలవెంకటనరసయ్యని, వారి స్వగ్రామము పొట్లపాడుకువెళ్లి పరామర్శించి, సన్మానించారు. జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు పసుపులేటి చిరంజీవి, పుప్పాల రుద్ర లు కార్యక్రమాన్ని పర్యవేక్షించగా, ఈ కార్యక్రమంలో దర్శి నగర పంచాయతీ అధ్యక్షులు చాతిరాశి కొండయ్య, దొనకొండ మండల కమిటీ అధ్యక్షులు గుండాల నాగేంద్ర ప్రసాద్, దర్శి మండల నాయకులు పుప్పాల పాపారావు, కురిచేడు జడ్పీటీసీ కంటెస్టెంట్ మరియు కురిచేడు మండల కమిటీ ఉపాధ్యక్షులు వేమా శ్రీను, కురిచేడు మండల కమిటీ ఉపాధ్యక్షులు మంచాల నరసింహారావు, దర్శి మండల కమిటీ కార్యదర్సులు ఉప్పు ఆంజనేయులు, మారాబత్తుని వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ దంపతులకు బండారు ఆర్థిక సహాయం



నరసాపురం, జూన్ 10 (ప్రజాపాలన ప్రతినిధి) : ఇటీవల కురిసిన భారీ వర్షం, ఈదురు గాలులకు నరసాపురం మండలం యర్రంశెట్టి పాలెం చవ్వాకులవారి మెరకలో దివ్యాంగ దంపతులైన మల్ల గోపాలరావు, అంజమ్మల తాటాకింటిపై చెట్టు కూలి ఇల్లు నేలమట్టమైంది. ఈ పరిస్థితితో వారి కుటుంబం కూలిన ఇంటి చెంతనే దిక్కుతోచని పరిస్థితిలో కాలం వెళ్లబుచ్చుతున్న నేపథ్యంలో గోపాలరావు కుటుంబానికి నరసాపురం మాజీ శాసనసభ్యులు బండారు మాధవనాయుడు 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని శుక్రవారం ఆయన సోదరుడు బండారు పటేల్ రాజానాయుడు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి తాము అండగా ఉంటామని పటేల్ రాజానాయుడు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట చిటికెల రామ్మోహన్ రావు, సింగంశెట్టి తాతాజీ, పులపర్తి దత్తు, చెల్లబోయిన లక్ష్మణ్, సి. హనుమ, నడిపూడి కృష్ణ, చాగంటి నరేంద్ర, ముత్తయ్య, చల్లా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమగ్రావెల్ తవ్వకాలు అరికట్టాలని ఆర్.డి.ఓ.ర వీం దర్ కివినతి పత్రం అందజేస్తున్న తెదేపా నాయకులు



నందిగామ జూన్ 10 ప్రజాపాలన ప్రతినిధి: ఇటీవల కాలంలో పట్టణంలో కాక రేపిన అక్రమ గ్రావెల్ తవ్వ కాలు నిలుపుదల చేయాలని తెదేపా నాయకులు గ్రా వెల్ క్వారీ దగ్గర అనేకసార్లు నిరసన కార్యక్రమాలు మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో చేప ట్టారు. ఇదే విషయాన్ని పురస్కరించుకొని తెదేపా నా యకులు ఆర్డీవో కార్యాలయం దగ్గర ఈ తవ్వకాలు అరికట్టాలని దోషులపై చట్టపరమైన చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేస్తూ ఆర్డీవో రవీందర్ కి వినతి పత్రం అందజేశారుజగనన్న ఇళ్ల స్థలాల కు గ్రావెల్ రవాణా పేరుతో విచ్చలవిడిగా ప్రైవేటు వెంచర్ల కి భా రీ ధరకు గ్రావెల్ అమ్మకాలు జరుపుతున్నారనివెం టనే నిలుపుదల చేయాలని లేదంటే ఆందోళన చేస్తా మని హెచ్చరించారుఅక్రమ గ్రావెల్ రవాణా వెంటనే నిలుపుదల చేయాలని తెదేపా నాయకులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షులు హెచ్ ఓ రాము వీరంకి వీరస్వామి తదితరులు పాల్గొ న్నారు.

## జిల్లా వైసిపి పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవంలో ప్ర భుత్వ విప్ సామినేని ఉదయభాను



విజయవాడ జూన్ 10 ప్రజాపాలన ప్రతినిధి:ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో విజయసాయిరెడ్డి జిల్లా ఇన్ చార్జ్ మంత్రి తానేటి అనిత మరియు సహచర జిల్లా ఎమ్మె ల్యేలతో కలిసి పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్%ఉ% ఎమ్మె ల్యే సామినేనిఉ దయభాను పాల్గొన్నారు.

## బీజేపీ ఎమ్మెల్యే కుమార్తె 'వీఐపీ డిస్‌ప్లే'పై కాంగ్రెస్ ఫైర్



బెంగళూరు: కర్ణాటక బీజేపీ ఎమ్మెల్యే కుమార్తె ఒకరు కారులో అతి వేగంగా వెళ్లడమే కాకుండా అడ్డుకున్న పోలీసులతో అసభ్యంగా ప్రవర్తించిన ఘటనపై కాంగ్రెస్ స్పందించింది. కాంగ్రెస్ నేత డాక్టర్ శంకర గుహ ద్వారకానాథ్ బెల్లూరు ఈ ఘటనపై మాట్లాడుతూ.. బీజేపీపై విరుచుకుపడ్డారు. ఇంట్లో చూసిన వాటిని పిల్లలు ఇమిటేట్ చేస్తున్నారన్న ఆయన.. బీజేపీ ఎమ్మెల్యే కుమార్తె ప్రవర్తనపై ఆందోళన వ్యక్తం చేశారు. దీనిని సిగ్గుచేటైన విషయంగా అభివర్ణించిన ద్వారకానాథ్.. ఈ విషయంలో కేంద్రం జోక్యం చేసుకుని ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, వీఐపీలు, సాధారణ ప్రజలు అంటూ చట్టం విషయంలో పక్షపాతం వహించొద్దని కర్ణాటక పోలీసులకు హితవు పలికారు. తమ చుట్టూ జరుగుతున్న వాటిని పిల్లలు అనుకరించాలని చూస్తుంటారని, డాక్టర్‌గా తానీ విషయం చెప్పగలనని అన్నారు. పిల్లలు తమ ఇంట్లోని పెద్ద వారిని నుంచి ఎంతో నేర్చుకుంటారని అన్నారు. అయితే, దురదృష్టవశాత్తు ఇంట్లో నేర్చుకున్న దురహంకారాన్ని ఎమ్మెల్యే కుమార్తె బహిరంగంగా ప్రదర్శించిందన్నారు.మాజీ మంత్రి, సిట్టింగ్ ఎమ్మెల్యే కుమార్తెగా ఆమె మరింత బాధ్యతాయుతంగా ప్రవర్తించాల్సిందని, మరింత వినయంగా, మరింత జాగ్రత్తగా వ్యవహరించి ఉంటే బాగుండేదన్నారు. కుమార్తె చేసిన తప్పును తండ్రి సమర్థించుకోవడం ఇంకా దారుణమైన విషయమని ద్వారకానాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది సిగ్గుచేటని, ఖండించాల్సిన విషయమని అన్నారు. ఈ విషయంలో కేంద్రం సీరియస్‌గా దృష్టిసారించాల్సిన అవసరం ఉందన్నారు. అధికారం నెత్తికెక్కి సామాన్యులను లెక్క చేయడం లేదని దుమ్మెత్తిపోశారు. వారు చేసిన ఈ పనికి క్షమాపణలు చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు.ఈ విషయంలో పోలీసుల ప్రవర్తనపైనా ద్వారకానాథ్ మండిపడ్డారు. పోలీసులతో అలా అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తి ఓ సాధారణ పౌరుడు అయి ఉంటే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే జైలుకు పంపి ఉండేవారన్నారు.

## ఘనంగా నటసింహం నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు



సత్తైనవల్లి ప్రజాపాలన :లినటసింహ నందమూరి బాలకృష్ణలి గారి జన్మదిన వేడుకలు సత్తెనపల్లి యన్,టి,ఆర్ భవన్ లో ఘనంగా నిర్వహించిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి బాలయ్య బాబు కు శుభాకాంక్షలు తెలిపారు ఇదే సందర్భంగా పుట్టిన రోజు జరుపుకుంటున్న పార్టీ నాయకులు కంబాల వెంకటేశ్వరరావు, కేతవత్ పున్నయ్య నాయక్, గొల్లపల్లి వీరాంజనేయులు, గార్ల చేత కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలుగుదేశంపార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మక్కపాటి రామచంద్రరావు, పల్నాడు జిల్లా తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షులు సయ్యద్ పెద కరిముల్లా, పల్నాడు జిల్లా తెలుగుదేశంపార్టీ అధికార ప్రతినిధి పూజల వెంకట కోటయ్య, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ వలి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు, సత్తెనపల్లి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పెనుముచ్చు రామారావు, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు గుర్రం వెంకటేశ్వరరావు, పల్నాడు జిల్లా తెలుగు యువత కార్యదర్శి షేక్ మాదల ఖాసీం, పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ చిన అబ్దుల్లా, ముప్పాళ్ళ మండల తెలుగు యువత అధ్యక్షుడు చింక అర్జునరావు, పసుపులేటి లింగేశ్వరరావు, బండారు నాగరాజు, రాంబో బుడే, టి హనుమంతరావు, స్టార్ సుబాని, పోతుగ%శీ%టి నరసింహారావు, షేక్ మీరా హుసేన్, గాలి ఆంజనేయులు, దేవళ్ల జగన్నాథం, కర్నాటి మల్లేశ్వరరావు, కందుల కొండలు, అనుముల కొండలు, యం, వెంకటేశ్వర్లు, నూర్ బాషా సుబాని, షేక్ ముస్తఫా, మక్కపాటి సుధాకర్, కందుల గోపి, కందుల అజయ్, గణేష్ వెంకట్రావు, పడవల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# బాలకృష్ణ జన్మదిన వేడుకలు



రాజుపాలెం పజాపాలన : సిద్ధాంతాన్ని నమ్ముతూ ఎందరో క్యాన్సర్ వ్యాధి బాధపడుతున్న వ్యక్తులకు నేనున్నానంటూ భరోసా కల్పిస్తూ ఉచిత వైద్యం అందిస్తు క్యాన్సర్ హాస్పిటల్ లో స్థాపించడం జరిగింది ఈరోజు శ్రీ నందమూరి బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ చైర్మన్ శ్రీ నందమూరి బాలకృష్ణ గారి జన్మదినం సందర్భంగా ఆయన అడుగుజాడల్లో మా వంతు మేము సమాజ సేవ చేయాలనే ఉద్దేశంతో ఆయన జన్మదినం సందర్భంగా దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ నిర్వహిస్తున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అనాథ పిల్లల ఆశ్రమం లో ఉదయం పూట టిఫిను సాయంత్రం పూటఅన్నదాన కార్యక్రమం చేయడం జరుగుతున్నది ఈ కార్యక్రమంలో కెవిఎన్ఆర్ విద్యాసంస్థల డైరెక్టర్ కోనేటి నరసింహారావు బాడిశ మస్తాన్ రావు మరియు సాధినేని నరసింహారావు సొసైటీ చైర్మన్ గరికపాటి శంకర్రావు జి సైదులు ఏ మణికంఠ కే వెంకటేష్ పాల్గొనడం జరిగినది

## ప్రజానాయకుడిగా,క్యాన్సర్ బాధితులను ఆదుకుంటున్న మనసున్న మనిషి బాలయ్య:

**నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు**



నరసరావుపేట. జూన్ 10.(ప్రజాపాలన ప్రతినిధి):హిందూపూర్ శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగు దేశం పార్టీ శ్రేణులు, బాలయ్య బాబు అభిమానులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ సినీరంగంలో కథానాయకుడిగా, రాజకీయరంగంలో ప్రజానాయకుడిగా, క్యాన్సర్ బాధితులను ఆదుకుంటున్న మనసున్న మనిషి బాలకృష్ణ గారిని పేర్కొన్నారు.ఆభగవంతుని ఆశీస్సులతో బాలయ్య నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



విజయవాడ జూన్ 10ప్రజాపాలన ప్రతినిధి:నగరంలో స్వాతి రోడ్డు , కొండవీడు కళ్యాణ మండపం పక్క రో డ్లో ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు వి జయసాయిరెడ్డి , జిల్లా అధ్యక్షుడు వెల్లంపల్లి శ్రీనివాస్ , ఇన్చార్జి మంత్రి తానేటి వనిత , ఇతర మంత్రులు జో గి రమేష్ ,అంబటి రాంబాబు మరియు జిల్లా శాసన సభ్యులు ,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకు లతో కలిసి నందిగామ శాసనసభ్యులు డాక్టర్ మొం డితోక జగన్ మోహన్ రావు గారు పాల్గొన్నారు.

## వివాహ రిసెప్షన్ వేడుకలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలుగు తెదేపా జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



చందర్లపాడు జూన్ 10 ప్రజాపాలన ప్రతినిధి:గ్రామం లో అలివేలమ్మ తల్లి ఫంక్షన్ హాల్ నందు గ్రామానికి చెందిన పిన్నెల్లి లింగయ్య కుమారుని వివాహ రిసెప్ష న్ వేడుకలో టీడీపీ జాతీయ కోశాధికారి %ఉ% మాజీ ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, మాజీ శా సనసభ్యులు తంగిరాల సౌమ్యపాల్గొని నూతన వ ధూవరులను దీవించి శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమంలో కోట వీరబాబు, పునుగుపాటి పుల్ల య్య, తదితరులు పాల్గొన్నారు

## సబ్ జూనియర్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో గీతికకు రజక పథకం




నరసరావుపేట. జూన్ 10. (ప్రజాపాలన ప్రతినిధి) :ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల సబ్ జూనియర్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో గీతిక రజత పతకం ... జె.ఎన్.టి. యూ - ఎన్ ప్రథమ సంవత్సరం ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విద్యార్థిని జి. నాగసాయి గీతిక ఈ నెల 8 తేది నుండి 10 వరకు మంగళగిరి పట్టణం లో నిర్వహిస్తున్న అంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల సబ్ జానియర్, జానియర్, సినియర్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో సబ్ జానియర్ 69 కేజీల వెయిట్ కేటగిరీ విభాగములో 270 కేజిలు బరువును ఎత్తి రజత పతకం సాధించింది. 9వ అంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల సబ్ జూనియర్ పవర్ లిఫ్టింగ్ పోటిలలో తమ కళాశాల విద్యార్థిని గీతిక రజత పతకం సాధించడం చాలా హర్షించదగిన విషయం అని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ %జష్ట్ర%.శ్రీనివాసరావు వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసరు కె శొభన్ బాబు వివిద విభాగ అధిపతుల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది గీతిక ను అభినందిచారు.

## గోగులపాడు గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



నరసరావుపేట. జూన్ 10.(ప్రజాపాలన ప్రతినిధి) :రొంపిచర్ల మండలంలోని గోగులపాడు గ్రామంలో నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శుక్రవారం పర్యటించారు. గ్రామంలో నూతనంగా ప్రతిష్టించిన హరి హరి క్షేత్రం ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొన్నారు. ఆలయంలో ఏర్పాటు చేసిన వివిధ దేవతా మూర్తులు విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోగులపాడు గ్రామంలో శ్రీ అంకమ్మ తల్లి ఆలయ ప్రతిష్ఠా మహోత్సవం సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాగశాలలో నిర్వహించిన యజ్ఞంలో పాల్గొన్నారు. గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న చర్చ్ ను సందర్శించి త్వరలోనే కాంపౌండ్ వాల్ కూడా నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోగులపాడు గ్రామం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేడ్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేడ్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ Rs 5000/-
13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, Rs 5000/-
14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ Rs 2000/-
15. రత్నశ్రీ పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ Rs 2000/-

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు
మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 11, జూన్ 2022

# దగ్ధ ధరిత్రి ధనిక దేశాల దారుణమే

1972లో తొలి పర్యావరణ సదస్సు స్టాక్ హోమ్‌లో జరిగి 50 సంవత్సరాలు అయిన సందర్భంగా ఇటీవల (జూన్ 2, 3 తేదీల్లో) అదే నగరంలో స్టాక్ హోమ్ ం 50 పర్యావరణ సదస్సు జరిగింది. 'అందరి శ్రేయస్సుకు ఆరోగ్యకరమైన భూగోళం: మన బాధ్యత, మన అవకాశం' అనే లక్ష్యంతో ఈ సదస్సును నిర్వహించారు. ఇటువంటి సదస్సులు ఇంతకు ముందెన్నడూ లేని విధంగా దాదాపు పూర్తిగా బధిరుల మధ్య సంభాషణలుగా పరిణమించాయి. ప్రపంచం రెండు భిన్న గ్రహాలపై నివశిస్తున్నట్టుగా కనిపిస్తోంది. రెండిటి మధ్య ఒక పెద్ద అగాధం. ఒకదాని సమస్యల పట్ల మరొకదానికి అనంతంగా అవగాహనారాహిత్యం!కశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా ప్రచండ వడగాడ్పులు వీస్తున్నాయి. నేను నివశిస్తున్న న్యూఢిల్లీ ఒక ప్రత్యక్ష నరకమైపోయింది. సగటు ఉష్ణోగ్రతలు 47 డిగ్రీల సెల్సియస్‌కు మించిపోయాయి. అయితే సాపేక్షంగా నవీన జీవన సదుపాయాలు ఉన్న నాలాంటి వారికి ఈ చండ్ర గాడ్పుల వల్ల పెద్ద ఇబ్బందేమీలేదు. ఇబ్బందల్లా 'పగళ్లన్నీ పగిలిపోతున్నా' మండుటెండల్లో తప్పనిసరిగా పని చేయక తప్పని కోట్లాది సన్నకారు, చిన్నకారు రైతులు, రైతు కూలీలు, నిర్మాణ రంగ శ్రామికులకే. వారు 'గబ్బిలం వలే క్రాగిపోతున్నారు'. రుతువుల తీవ్రతకు వారే సదా బాధితులు. యాతనామయ శ్రమ వారిని వేదనాభరితులను చేస్తోంది. అయినా శ్రమకు విరామం లేదు. ఈ విపత్కర పరిస్థితి వారిని అనారోగ్య పీడితులను చేస్తోంది. ఎంతో మంది ప్రాణాలనూ హరిస్తోంది. మనుషులేకాదు మొక్కలూ ఈ వేసవి తీవ్రతను తట్టుకోలేక పోతున్నాయి. ఈ ఏడాది ఉష్ణోగ్రతలు చాలా ముందుగానే పెరిగిపోయాయని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. సాధారణంగా మేలో సంభవించే ఉష్ణోగ్రతల పెరుగుదల మార్చిలోనే సంభవించిందని వారు తెలిపారు. వేడి తీవ్రత ఎంత విధ్వంసకరంగా ఉందో మరి చెప్పాలా? ఈ వైపరీత్యానికి కారణమేమిటి? లా నినా! (పసిఫిక్ మహాసముద్రంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతల దృగ్విషయం). అలాగే 'పశ్చిమ ఉపద్రవం' (వెస్ట్రన్ డిస్ట్రబన్స్ %--% మధ్యధరా సముద్రంలో ఏర్పడే అల్పపీడనాలు)లో చోటుచేసుకుంటున్న మార్పులు. పశ్చిమ దేశాల నుంచి భారత ఉపఖండంలోకి ప్రవేశించే ఈ అల్పపీడనాలు వేసవిలో వడగాడ్పుల ప్రభావాన్ని తగ్గిస్తాయి. అయితే ఈ ఏడాది అవి బలహీనంగా ఉండడం వల్ల వడగాడ్పులు తీవ్రమయ్యాయి. చెప్పవచ్చిందేమిటంటే పరిస్థితులు సరిగ్గా లేవు, ఏమాత్రం సరిగ్గా లేవు. విపత్కర వాతావరణ పరిస్థితులను ఎదుర్కోవడానికి మనం భిన్న పద్ధతులను అనుసరించవలసి వుందన్న విషయాన్ని మనం గ్రహించి తీరాలి. ఉష్ణోగ్రతల విపరీత పెరుగుదల మరింత తీవ్రమవుతుందేగానీ తగ్గదనే విషయాన్ని మనం విస్మరించకూడదు. వాతావరణ మార్పుకు సూచకాలు అయిన నాలుగు కీలక అంశాలు 2021లో రికార్డు స్థాయికి చేరాయని 'ప్రపంచ శీతోష్ణస్థితి%--%2021' నివేదిక వెల్లడించింది ('ప్రపంచ వాతావరణ సంస్థ' ఈ ఏడాది మేలో ఈ నివేదికను విడుదల చేసింది) ఆ నాలుగు కీలక సూచకాలు: హరిత గృహ వాయువు సాంద్రత (జిహెచ్‌జి), సముద్ర మట్టాల పెరుగుదల, సముద్ర ఉష్ణోగ్రత, సముద్ర ఆమ్లీకరణ. ఈ సమస్యలను అధిగమించేందుకు ప్రత్యామ్నాయాలు ఏమిటి? 1) పెరుగుతున్న ఉష్ణోగ్రతలను తట్టుకోవడానికై ప్రజలు అందరికీ విద్యుత్‌ను అందుబాటులో ఉంచడంబీ 2) మరింత మెరుగైన రక్షణలతో, మరింత గాలి, కాంతికి ఆస్కారముండే విధంగా గృహ నిర్మాణంబీ 3) ఎల్లెడలా మొక్కలను మిక్కిలిగా నాటడంబీ 4) తాగు, సాగు అవసరాలకు నీటిని మరింతగా నిల్వ చేసుకోవడం. ఇవి, మన నగరాల సూక్ష్మ వాతావరణాన్ని కూడా చల్లబరుస్తాయి. అయితే ఇందుకు పరిమితులు అపారమైనవి. పెరుగుతోన్న ఉష్ణోగ్రతలకు అనుగుణంగా మనం మన జీవనశైలిని మార్చుకోవల్సిన అవసరముంది. అయితే ఈ మార్పుల వల్ల ఎక్కువ యాతనలకు గురయ్యేది పేద ప్రజలే అన్న వాస్తవాన్ని మనం విస్మరించకూడదు. నా పరిసరాలలోనూ, విశాల ప్రపంచంలోనూ నెలకొనివున్న కఠోర పరిస్థితుల గురించి మాత్రమే నేను ఆవేదన చెందడం లేదు. వాతావరణ మార్పు నిరోధ కార్యకర్తగా, పర్యావరణవేత్తగా పరిస్థితులను మెరుగుపరచడంలో నేను విఫలమయ్యాయని (మన మందరమూ విఫలమైన వాళ్లమేకామూ?) ఆ వాస్తవాలు నాకు విశదం చేశాయి. మరొక బాధాకరమైన అనుభవం గురించి కూడా నేను తప్పక చెప్పాల్సి ఉంది. భారత్‌లో విధ్వంసకరంగా ఉష్ణోగ్రతలు పెరిగిపోవడం గురించి మరింత విపులంగా, లోతుగా తెలుసుకునేందుకు పాశ్చాత్య మీడియా ప్రతినిధులు నన్ను తరచు ఇంటర్వ్యూ చేయడం కద్దు. వాతావరణ మార్పులను ఎదుర్కొనేందుకు భారత్ ఏమి చేస్తుందనేది వారి తొలి ప్రశ్నగా ఉండడం పరిపాటి. ఆ తరువాత విద్యుదుత్పాదనకు భారత్ ఇప్పటికీ బొగ్గునే ప్రధాన వనరుగా ఎందుకు ఉపయోగించుకుంటుందని తప్పక అడుగుతారు. ఇక చివరగా ఎండలు తీవ్రమవుతున్న కొద్దీ విద్యుత్ డిమాండ్ పెరుగుతున్న దృష్ట్యా, బొగ్గును మరింతగా మండించడం అనివార్యమవుతుందికదా అని వ్యాఖ్యానిస్తారు. ఈ ప్రశ్నలకు నేను ఎలా ప్రతిస్పందించాలి?ఏ ప్రమాణాలతో చూసినా హరిత గృహ వాయు ఉద్గారాలలో భారత్ వాటా చాలా అల్పమని నేను ఎలా వివరించాలి? వాతావరణంలో కాలుష్య వాయువులు పేరుకుపోయి చండ్రగాడ్పులు ప్రచండమవడంలో భారత్ పాత్ర తక్కువ అని నేను ఎలా విశదీకరించాలి? భారత దేశ పేదలు, ఆ మాటకొస్తే ధనికులపై నిందలు మోపడం కాకుండా నష్టపరిహారాల విషయమై మనం చర్చలు జరపాల్సిన అవసరముందని నేను ఎలా వివరించాలి? భారత్ లాంటి దేశాలలో వాతావరణ మార్పుల గురించిన వాస్తవాలను ప్రపంచ మీడియా సంస్థలు మరింత నిష్పాక్షికంగా, విపులంగా తెలుసుకోవాల్సిన అవసరముందని నేను ఎలా చెప్పాలి?మన శ్రేయస్సు నిమిత్తం జిహెచ్‌జి ఉద్గారాలను తగ్గించేందుకు మనం మరిన్ని పటిష్ఠ చర్యలు చేపట్టవలసి ఉంది. ఇది తప్పనిసరి. అయితే పాశ్చాత్య సంపన్న దేశాలు ఈ సమస్యకు ప్రధానంగా ఎలా కారణమవుతున్నాయనే విషయాన్ని మనం చర్చించి తీరాలి. ఆ ఉద్గారాల స్థాయిని తగ్గించేందుకు ఆ దేశాలు ఎలాంటి చర్యలు చేపడుతున్నారనే విషయాన్నే కాకుండా విశాల ప్రపంచానికి తమ వల్ల జరిగిన నష్టాలకు అవి పరిహారం చెల్లించాల్సిన విషయాన్ని కూడా మనం చర్చించవలసిన అవసరమున్నది. సంపన్న దేశాలకు ఇబ్బంది కలిగించే సత్యమిది. కనుకనే అది విన్పించడం లేదు. మేము ఎంతగా డిమాండ్ చేసినా వారు విన్పించుకోవడం లేదు. ఈ వైఖరి మారాలి. మరింత మెరుగైన, భద్రమైన ప్రపంచాన్ని నిర్మించుకునేందుకు పాశ్చాత్య సంపన్న దేశాల వైఖరి మారితీరాలి. అప్పుడు మాత్రమే మన ధరిత్రికి సంపూర్ణ రక్షణ సమకూరుతుంది. మానవాళి మనుగడకు ముప్పు తొలగిపోతుంది.

# ఈ 'విదేశీ దాడి'ని ఎదుర్కోవడమెలా?

మోదీప్రభుత్వం అసాధారణ చిక్కుల్లో పడినందుకు ఆనందిందిస్తున్న వారి సంఖ్య తక్కువేమీ కాదు. సామాజిక మాధ్యమాలను నిత్యం శ్రద్ధగా అనుసరించే నా స్నేహితులు ఇప్పుడు భారత్‌పై ధ్వజమెత్తుతున్న దేశాల సంఖ్యను లెక్కపెడుతున్నారు: ఖతార్, సౌదీ అరేబియా, జోర్డాన్, ఇండోనేసియా, లిబియా....... ఈ జాబితా చాలా పొడుగైనది సుమా! భారత్ దైవదూషణకు పాల్పడిందనేది ఆ దేశాల అభియోగం. మున్నెన్నడూ లేని విధంగా భారత్‌ను అవి చీల్చి చెండాడుతున్నాయి. న్యూఢిల్లీకి ఇదొక అసాధారణ దౌత్య సంకటం. అధికార పార్టీ ప్రతినిధులు, 'అణా కానీ' వారే కావచ్చు కానీ ప్రవక్త మహమ్మద్‌కు వ్యతిరేకంగా గర్హనీయమైన వ్యాఖ్యలు చేశారంటూ ప్రపంచ ముస్లిం దేశాలు మండిపడుతున్నాయి. అంతర్గత పోరాటాలలో, బయట వారి మద్దతును పొందడమనేది శ్రేయస్కరం కాదు. నరేంద్ర మోదీకి వీసా జారీ చేసేందుకు అమెరికా నిరాకరణ, మానవ హక్కుల విషయంలో మన ప్రభుత్వ అలక్ష్య ధోరణిని యూరోపియన్ యూనియన్ తూర్పార పట్టడం లేదా బ్రిటిష్ పార్లమెంటులో ఇటీవలి మన రైతాంగ పోరాటంపై చర్చ మొదలైనవి నేను హర్షించలేనివి. అధ్యక్షుడు జో బైడెన్ నిర్వహించిన 'ప్రజాస్వామ్య సదస్సు' సందర్భంగా గత డిసెంబర్‌లో అమెరికా ప్రతిష్ఠాత్మక పత్రిక ఒకటి నన్నిలా ప్రశ్నించింది: భారత్‌లో ప్రజాస్వామ్యాన్ని మరింతగా పటిష్ఠపరచేందుకు అమెరికా నిర్దిష్టంగా చేయగల సహాయమేమిటి?'. 'దూరంగా ఉండండి' అనేదే ఆ ప్రశ్నకు నా సమాధానమని నేను జవాబిచ్చాను. పశ్చిమ ఆసియాలోని రాచరిక నియంతృత్వ రాజ్యాలు పాశ్చాత్య దేశాలవలే దురహంకారపూరితమైనవి కావు, సందేహం లేదు. అవి, సామ్రాజ్యవాద పెత్తందారీ దేశాలు అంతకంటే కాదు. అయితే బీజేపీ అధికార ప్రతినిధుల వ్యాఖ్యలపై అంతర్జాతీయ దుమారం, దేశంలో అడ్డూ అదుపులేకుండా సాగుతోన్న మత విద్వేష ప్రలాపాలను అడ్డుకునేందుకు అవసరమైనదని చెప్పవచ్చు. మోదీ ప్రభుత్వం తన స్వరాన్ని తగ్గించక తప్పలేదు. ఇది అనివార్యం.అయితే మోదీ సర్కార్‌కు వ్యతిరేకంగా సాగుతోన్న ఈ అంతర్జాతీయ ప్రచారోద్యమం పట్ల మనం సంయమన వైఖరి చూపి తీరాలి. ఆ విమర్శలను స్వాగతించడం తగదు. వాటిని మరింత తీవ్రం చేయాలన్న ప్రలోభాన్ని ప్రతిఘటించి తీరాలి. ఎందుకని? అంతర్జాతీయ రంగంలో భారత్ ప్రతిష్ఠ మసకబారడం మనకు శ్రేయస్కరం కాదు. దేశంలో మత విద్వేషం పెచ్చరిల్లిపోతున్న మాట నిజమే. అయితే దానినెదుర్కొనేందుకు అంతర్జాతీయ ఇస్లామిక్ సమాజంపై ఆధారపడవలసిరావడం వివేకవంతం కాబోదు. మన పోరాటానికి అంతకంటే మెరుగైన పద్ధతులు. మార్గాలు ఉన్నాయనే వాస్తవాన్ని ప్రపంచ పౌరులుగా మనం తెలుసుకోవాలి. మన సహచర ముస్లిం పౌరుల శ్రేయోభిలాషులుగా, మోదీ సర్కార్‌కు వ్యతిరేకంగా ఇస్లామిక్ దేశాల ప్రచారోద్యమ దీర్ఘకాలిక పర్యవసానాలను మనం ఎట్టి పరిస్థితులలోనూ ఉపేక్షించకూడదు. విద్వేష రాజకీయాలకు వ్యతిరేకంగా మనం చేస్తోన్న పోరాటానికి ఆ ప్రచారోద్యమం సహాయకారి కాదు, కాబోదు. ఆదేశాలకు మనం ధన్యవాదాలు చెప్పాలి. అదే సమయంలో మీ సహాయం మాకు అవసరంలేదని స్పష్టంగా చెప్పి తీరాలి. ఇదే ఇప్పుడు మనం చూపవలసిన విజ్ఞత. ప్రపంచ వ్యాప్తంగా ముస్లిం దేశాల నుంచి భారత్‌పై వస్తున్న విమర్శల వెల్లువ దైవదూషణ గురించి మాత్రమేనన్న విషయాన్ని మనం విస్మరించకూడదు. బీజేపీ అధికార ప్రతినిధుల వ్యాఖ్యలు ప్రవక్త మహమ్మద్‌ను ఉద్దేశపూర్వకంగా కించపరిచాయన్నది వాటి అభియోగం. ఈ కారణంగానే చార్లీ హెబ్డో కార్టూన్స్‌కు వ్యతిరేకంగా ప్రతిస్పందించినట్టుగానే ఈ వ్యాఖ్యల విషయంలో కూడా ఇస్లామిక్ ప్రపంచం ప్రతిస్పందించింది. ఈ వివాదాన్ని సామరస్యపూర్వకంగా పరిష్కరించుకుంటే పరిస్థితులు చక్కబడతాయి. మరి ఈ వివాదాన్ని పరిష్కరించుకోవడంలో మనకెదురవుతున్న సవాల్ భిన్నమైనది. మన దేశంలో దైవదూషణ వ్యతిరేక చట్టం అనేది లేదు. ఉండాల్సిన అవసరం లేదు కూడా. ఉద్దేశపూర్వకంగా గానీ, దురుద్దేశపూర్వకంగా గానీ ఏ మతాన్ని అయినా అవమానించినా, భిన్న మత విశ్వాసాలు గల పౌరులను ఆ ప్రాతిపదికన అగౌరవపరిచినా శిక్షార్హులవుతారు. మన రాజ్యాంగం ఈ విషయాన్ని స్పష్టంగా చెప్పింది. ఆ నిర్దేశానికి అనుగుణంగా పటిష్ఠ చట్టాలు ఉన్నాయి. సరే, ఇప్పుడు మనం ప్రధానంగా దృష్టి కేంద్రీకరించవలసిన సమస్యేమిటి? ముస్లిం సమాజానికి వ్యతికేకంగా పెచ్చరిల్లుతున్న విద్వేష ప్రసంగాలు, హింసాకాండ. దైవదూషణ జరిగిందన్న అభియోగంతో ముమ్మరంగా సాగుతున్న ఖండన మండనలకు నైతిక ప్రాతిపదిక లేదు. భారత్‌ను విమర్శిస్తున్న ఇస్లామిక్ దేశాలు చాలా వాటిలో మైనారిటీ మతస్థులకు మత స్వేచ్ఛ లేదు. అయినా మైనారిటీలకు మత స్వాతంత్ర్యంపై అవి మనకు ధర్మోపన్యాసాలు చేస్తున్నాయి. పైగా ఇతర దేశాలలోని ముస్లింలు చేస్తున్న న్యాయబద్ధ పోరాటాలకు తగు మద్దతునిచ్చిన చరిత్ర కూడా ఈ దేశాలకు సరిగా లేదు. చైనాలో ఉయీఘర్ ముస్లింలు ఎదుర్కొంటున్న అమానుష వివక్షకు వ్యతిరేకంగా పాకిస్థాన్ ఎన్నడైనా ఒక్క మాట మాట్లాడిందా? సామాన్య భారతీయ ముస్లింలు ఎదుర్కొంటున్న యాతనలు, కష్టాల గురించి ఆ ఇస్లామిక్ దేశాలు ఎప్పుడైనా పట్టించుకున్నాయా?నైతిక కారణాలను పక్కన పెట్టి సాధ్యాసాధ్యాల గురించి చూద్దాం. ముస్లింలకు వ్యతిరేకంగా బీజేపీ చేపడుతున్న చర్యలను అడ్డుకునేందుకు ఇస్లామిక్ దేశాల ప్రచారోద్యమం తోడ్పడుతుందా? నాకు సందేహమే. మోదీ ప్రభుత్వానికి గణనీయమైన ఇబ్బందిని కలిగించిన మాట నిజమే. అంతర్జాతీయంగా మోదీ ప్రతిష్ఠను అది దెబ్బతీసింది. ఆయన నాయకత్వ ఘనతను తగ్గించివేసింది. అయినా బీజేపీ మద్దతుదారుల ఆలోచనా రీతులను ఈ వాస్తవాలు ఏ విధంగానూ ప్రభావితం చేయవు. ఆ పార్టీ విధేయ మద్దతుదారులు తమ నాయకులకు ఎదురయిన సవాళ్లు, వారి ప్రతిస్పందనల తీరుతెన్నులను అర్థం చేసుకోగలుగుతారు. పార్టీ అధికార ప్రతినిధులు రాజకీయంగా సరైన వైఖరిని దృష్టిలో పెట్టుకుని మరింత జాగ్రత్తగా తమ వ్యాఖ్యలు చేస్తారు. అయితే రెండో శ్రేణి నాయకులు ముస్లింలపై తమ విమర్శనాస్త్రాలు, భౌతిక దాడులను కొనసాగిస్తారు. దైవదూషణ నిలచిపోతుంది, బుల్‌డోజర్లు కొనసాగుతాయి.భారత్ ప్రయోజనాలకు తీవ్ర నష్టం వాటిల్లేలా ముస్లిం దేశాలు కఠిన చర్యలు చేపడితే జరిగేదేమిటి? తత్ఫలితంగా నెలకొనే క్లిష్ట పరిస్థితులను బీజేపీ తన రాజకీయ ప్రయోజనాలకు తప్పకుండా ఉపయోగించుకుంటుంది. భారత్‌ను అన్యాయంగా దెబ్బతీస్తున్నారనే ప్రత్యారోపణతో తన వ్యతిరేకులను సైతం బీజేపీ ఆకట్టుకోగలుగుతుంది. చెప్పవచ్చిందేమిటంటే అంతర్జాతీయ ముస్లిం సౌభ్రాతృత్వమనేది భారతీయ ముస్లింల శ్రేయస్సుకు దోహదం చేయదు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఈ వ్యవహారాన్ని మెలితిప్పి తన సైద్ధాంతిక ప్రచారానికి ఉపయోగించుకుంటుంది. భారత్ పట్ల ముస్లింల సందేహాస్పద విధేయతకు రుజువుగా ఈ పరిణామాలను చూపే అవకాశం ఎంతైనా ఉన్నది. భారత్‌పై ఇస్లామిక్ దేశాల ప్రస్తుత ప్రచారోద్యమానికి దీటుగా సంఘ్ పరివార్ మరో ప్రచారోద్యమాన్ని విజయవంతంగా నిర్వహించే అవకాశం ఎంతైనా ఉంది. ఏది ఏమైనా ఈ సంఘటనలు ఏవీ ప్రధానమంత్రికి గానీ, ఆయన పార్టీకి గానీ ఎటువంటి నష్టాన్ని కలిగించబోవు.అంతర్జాతీయంగా భారత ప్రభుత్వానికి జరుగుతున్న గౌరవ హానిని మనం హర్షించగలమా? హర్షించలేము, హర్షించకూడదు. ఇది స్పష్టం. మన రాజ్యాంగ బద్ధ ప్రజాస్వామ్యాన్ని అంత మొందించేందుకు ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను అది అడ్డుకోగలదా? అడ్డుకోగలదని నేను భావించడం లేదు. భారతీయ ప్రజా జీవితం ఒక పవిత్ర సరిహద్దును భద్రంగా కాపాడుకొంటోంది. ప్రజాస్వామ్య పౌరులుగా మనకు, ఇతరుల భావాలు, అభిప్రాయాలను ప్రశ్నించే, విమర్శించే హక్కు, మన ప్రభుత్వాన్ని ప్రతిఘటించే హక్కు ఉన్నది. అయితే భారతదేశ పౌరులుగా అంతర్జాతీయ వేదికలపై మన ప్రభుత్వాన్ని మనం ఏ విధంగానూ విమర్శించం. ఈ రెండు అంశాల మధ్య ఉల్లంఘించరాని లక్ష్మణ రేఖ ఒకటి ఉంది. మనం ఆ రేఖను దాటడం లేదు. అయితే అత్యాధునిక సాంకేతికత అయిన ఇంటర్నెట్ ఇప్పుడు ఈ సరిహద్దును చెరిపివేసింది. అయినప్పటికీ మనం ఆ ఊహాత్మక లక్షణ రేఖను కాపాడుకోవాలి. అది మన విధ్యుక్త ధర్మం. ఈ నైతిక కర్తవ్యానికి మనం కట్టుబడి ఉండకపోతే మనం కష్టపడి సాధించుకున్న అంతర్జాతీయ గౌరవాన్ని మనకు మనమే వదిలేసుకున్న వాళ్లమవుతాం. ఇది శ్రేయస్కరంకాదు. అలా అని తాలిబన్ తరహా పాలకులు మైనారిటీల హక్కుల గురించి మనకు నీతులు చెప్పడాన్ని అంగీకరించగలమా? సమాధానం స్పష్టమే. అలాగే మానవ హక్కుల విషయమై అమెరికా ధర్మోపన్యాసాలను సైతం మనం వినవలసిన అవసరం లేదు. దైవదూషణ అభియోగంతో ఇతర దేశాలు మన వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడంపై వ్యక్తమవుతున్న హర్షామోదాలు, బుల్‌డోజర్‌ను ఎదుర్కోవడంలో మన అసమర్థతను అంగీకరించడమే అవుతుంది. ఏమైనా నేను ఒక విషయాన్ని స్పష్టంగా చెప్పదలుచుకున్నాను. మన దేశంలో మైనారిటీ మతస్తులకు వ్యతిరేకంగా సాగుతోన్న విద్వేష ప్రచారంపై పోరాటం ఇప్పుడే ప్రారంభమయింది. ఇది మన పోరాటం. మనమే చేయవలసిన పోరాటం. ఎవరి మద్దతు లేకుండా, తీసుకోకుండా మనమే చెయ్యవలసిన పోరాటమది. మనం కూర్చున్న కొమ్మను మనకు మనమే నరికి వేసుకుంటే మన ధర్మ పోరాటాన్ని మనం ఎలా చెయ్యగలుగుతాం?




# ఉస్మానియా విశ్వవిద్యాలయంలో వందేమాతరం

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో వందేమాతరం ఉద్యమం గురించి రామానంద తీర్థ (1903–72) తమ 'హైదరాబాదు స్వాతంత్ర్య పోరాటం'లో ఇలా రాశారు: 'విద్యావంతులైన యువకులలో జాతీయ భావం ప్రాదుర్భవించి గౌరవాస్పదమైన ఉద్యమాల్లో పాల్గొని కష్టనిష్టూరాల నెదుర్కొనాలనే త్యాగశీలము కలిగించింది. విద్యార్థి సంఘాలు ఏర్పాటై వాటి ద్వారా విద్యార్థులందరూ సమీకరణమై బలపడ్డారు. హైదరాబాదు విద్యార్థిలోకం మంచి పేరు సంపాదించుకొన్నది'.భారత జాతీయ కాంగ్రెస్ ప్రభావం హైదరాబాద్ సంస్థానంలో మొదటి నుంచీ ఏదో ఒక విధంగా ఉండేది. ఇరవయో శతాబ్ది మొదటి దశకంలో వందేమాతరం ఉద్యమ ప్రభావంతో కేశవరావు కొరాట్కర్, వామననాయక్ మొదలైన మేధావులు జాతీయ భావాల వ్యాప్తికి కృషి చేశారు. 1918లో హైదరాబాద్‌లో మొదటి కాంగ్రెస్ కమిటీ ఏర్పాటు చేయడంలో వామన్ నాయక్ కృషి విశేషంగా ఉంది. గాంధీయుగం ప్రారంభమైన తరువాత ఖిలాఫత్, సహాయ నిరాకరణ తదితర ఉద్యమాలు సంస్థాన ప్రజల్లో చైతన్య శీలతను పెంపొందించాయి. 1937లో బ్రిటిష్ ఇండియాలో కొత్త రాజ్యాంగం ప్రకారం రాష్ట్రాలలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వాలు సంస్థానాలలో ప్రజాస్వామ్య ఉద్యమాలను పురిగొల్పాయి. మధ్యతరగతి ప్రజలు చురుగ్గా పాల్గొన్న ఈ ఉద్యమాలు హైదరాబాద్ సంస్థానంలో స్టేట్ కాంగ్రెస్ ఏర్పాటుతో పరాకాష్టకు చేరాయి.1938లో హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ ఆవిర్భవించింది. నిద్రాణమై ఉన్న తెలంగాణ ప్రజలను జాగృత మొనర్చడానికి ఆంధ్ర మహాసభ కృషి చేయగా సంస్థానంలో రాజకీయ స్వాతంత్ర్యానికి, బాధ్యతాయుత ప్రభుత్వ ఏర్పాటు మొదలైన లక్ష్యాలకు స్టేట్ కాంగ్రెస్ పాటుపడింది. ప్రజాదరణ అంతకంతకూ పెరుగుతుండడంతో కలవరపడిన నిజాం ప్రభుత్వం 1938 సెప్టెంబర్‌లో స్టేట్ కాంగ్రెస్‌ను నిషేధించింది. ఈ నిషేధానికి వ్యతిరేకంగా స్టేట్ కాంగ్రెస్ నాయకులు సత్యాగ్రహోద్యమాన్ని ప్రారంభించారు. రెండు నెలల పాటు కొనసాగి గాంధీజీ సూచన మేరకు ఆగిపోయిన ఈ సత్యాగ్రహోద్యమం విద్యార్థులను అపూర్వంగా కదిలించింది. ఈ చైతన్యం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో వందేమాతరం ఉద్యమంగా పర్యవసించింది. 'భారత స్వాతంత్ర్యోద్యమంలో నూతన స్ఫూర్తిని, ఉత్తేజాన్ని కలిగించిన వందేమాతర గీతం ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థుల్లో జాతీయతా భావాన్ని, దేశభక్తిని ప్రోత్సహించింది'. యూనివర్శిటీ వసతి గృహాలలోని విద్యార్థులు వందేమాతరం గీతాన్ని ఆలపించేవారు. నిజాం ప్రభుత్వం ఈ గీతాలాపనను నిషేధించింది. విద్యార్థులు ప్రభుత్వ నిర్ణయాన్ని ధిక్కరించారు. ఆ నిషేధాన్ని తొలగించాలని విద్యార్థులు డిమాండ్ చూశారు. తొలగించక పోగా ఆలపించిన విద్యార్థులను రాత్రికి రాత్రి హాస్టళ్ల నుంచి పంపించివేశారు. వారికి మద్దతుగా విశ్వవిద్యాలయ విద్యార్థులు సమ్మె చేశారు. రెండు వారాల పాటు సమ్మె జరిగిన పిమ్మట క్షమాపణ చెప్పి కళాశాలలకు రావాలని, లేని పక్షంలో యూనివర్శిటీ నుంచి బహిష్కరిస్తామని అధికారులు అల్టిమేటం ఇచ్చారు. విద్యార్థులు లెక్కచేయలేదు. తమ సమ్మెను కొనసాగించారు. సంస్థానంలోని అన్ని ప్రాంతాల విద్యార్థులు సమ్మెలో చురుగ్గా పాల్గొన్నారు. ఫలితంగా వందలాది విద్యార్థులను యూనివర్శిటీ నుంచి బహిష్కరించారు. ఇలా బహిష్కరణకు గురైన విద్యార్థులను ఏ విశ్వవిద్యాలయంలో చేర్చుకోరాదని ఇంటర్ యూనివర్శిటీ బోర్డుకు ఓయూ అధికారులు ఫిర్యాదు చేశారు. అయితే నాగపూర్ విశ్వవిద్యాలయం వారు ఈ బహిష్కృత విద్యార్థులను చేర్చుకున్నారు. ఇలా విద్యాభ్యాసాన్ని కొనసాగించిన వారిలో పీవీ నరసింహారావు, నూకల రామచంద్రారెడ్డి, మొదలైన వారున్నారు. 'విద్యార్థులు అచంచల , అసదృశమైన దీక్షతో ఉన్నందువల్ల కొంతకాలం తరువాత మరోదశలో అధికారులు తాము జారీ చేసిన ఆజ్ఞను రద్దు చేసి వందేమాతరం పాట పాడడానికి అనుమతి ఇచ్చారు'.

# సామాజిక న్యాయం అంటే బలహీన వర్గాలను హత్య చేయడమేనా..?



పల్నాడు జిల్లా. జూన్ 10. (ప్రజాపాలన ప్రతినిధి) :బలహీన వర్గాలను హత్య చేయడమే నా వైసీపీ ప్రభుత్వ సామాజిక న్యాయం అంటే అని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి చంచల బాబు యాదవ్, నెల్లూరు పార్లమెంటు టిడిపి ఉపాధ్యక్షులు దయాకర్ గౌడ్, రాష్ట్ర బీసీ సాధికారత అధ్యక్షులు పి.ఎల్. రావు లు ప్రశ్నించారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ జల్లయ్య యాదవ్ ను హతమార్చిన వైసిపి గుండాలను పోలీసులు రక్షణ కల్పిస్తూ పరామర్శించేందుకు వస్తున్న టిడిపి నేతలను అడ్డుకొని అరెస్ట్ చేయడం దుర్మార్గమని ఖండించారు. తాము జల్లయ్య కుటుంబాన్ని పరామర్శించేందుకు వస్తున్నామని తెలిసి పల్నాడు జిల్లా ఎస్పీ మృతుడి జల్లయ్య భార్యతో పాటు మేనమామను విచారణ పేరుతో పిలిపించడం దుర్మార్గమన్నారు. హత్య కేసును నీరుగార్చేందుకు పోలీసులు బాధిత కుటుంబ సభ్యులపై తప్పుడు కేసులు బనాయించి ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో బలహీన వర్గాలను హత్య చేస్తూ మరోవైపు సామాజిక న్యాయం అంటూ వైసిపి ప్రభుత్వం ప్రచారం చేయడం ప్రజలు గుర్తిస్తున్నారని అన్నారు. ఒకవైపు బీసీలకు అన్యాయం చేస్తూ కార్పొరేషన్లకు నిధులు కేటాయించకుండా అలంకార ప్రాయమైన పదవులిచ్చి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం మోసం చేస్తోందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ, బిసి, ముస్లిం మైనారిటీ లు మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. పోలీసులు పక్షంగా వ్యవహరిస్తున్నారని ఒక పార్టీకి కొమ్ముకాస్తే తీవ్ర పరిణామాలు తప్పవని వారు హెచ్చరించారు. బీసీలకు బలహీనవర్గాలకు పుట్టినిల్లు టిడిపి అని, బడుగు బలహీన వర్గాల టిడిపి అండగా ఉంటుందన్నారు. ఒంగోలు లో జరిగిన మహానాడుకు లక్షలాది మంది ప్రజలు తరలిరావడంతో వైసిపి నేతల గుండెల్లో రైలు పరిగెత్తు ఉన్నాయని అందుకే బలహీన వర్గాలను భయభ్రాంతులకు గురి చేసేందుకు రాష్ట్రంలో హత్యా రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఇటువంటి వైసిపి దౌర్జన్యాలు ,అరాచకాలు, హత్యా రాజకీయాలు ప్రజల్లో వచ్చిన మార్పును అడ్డుకోలేదని రాష్ట్ర ప్రజలకు టిడిపి అండగా నిలిచి దుర్మార్గపు వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపడం ఖాయమని అన్నారు. జల్లయ్య యాదవ్ కుటుంబానికి టిడిపి అండగా నిలిచి 25 లక్షలు సహాయం అందించి దన్నారు. వైసిపి గుండాలు చేతిలో హత్యకు గురైన జల్లయ్య యాదవ్ కుటుంబాన్ని ప్రభుత్వం బాధ్యత వహిస్తూ ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బలహీన వర్గాల పై వైసీపీ ప్రభుత్వం ఇటువంటి అరాచకాలు మానుకోకపోతే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. సమావేశంలో నెల్లూరు పార్లమెంటు బీసీ సెల్ అధ్యక్షులు కత్తెర శ్రీనివాసులు, రాష్ట్ర తెలుగురైతు అధికార ప్రతినిధి పెమ్మసాని నాగేశ్వరరావు, బీసీ సెల్ టిడిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మునిస్వామి, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోటా శ్రీనివాసులు, నెల్లూరు రూరల్ బీసీ సెల్ అధ్యక్షులు కంది వెంకట సుబ్బారావు, బీసీ సెల్ జిల్లా టిడిపి అధికార ప్రతినిధి ఉప్పు భాస్కర్,టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు మేకల మధు, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి గంజాం రాఘవేంద్ర, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ఉప్పుటూరి బాలా గురు స్వామి, కావలి డివిజన్ బీసీ సెల్ అధ్యక్షుడు బడుగు వెంకయ్య, కావలి పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వేటూరి శివశంకర్, టిడిపి సీనియర్ నాయకులు నారా శ్రీనివాసులు నాయుడు. తెలుగుదేశం పార్టీ వినుకొండ నియోజకవర్గ సీనియర్ నాయకులు పెనల వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు

## ప్రీస్కూల్ విద్యను పూర్తి చేసుకున్న చిన్నారులకు సర్టిఫికెట్ల పంపిణీ



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి జూన్10: గుడివాడ పట్టణంలో ని అంగన్వాడీ కేంద్రాల్లో ప్రీస్కూల్ విద్యను పూర్తి చేసుకున్న చిన్నారులకు సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమాన్ని సందడి వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ సముద్ర వేణి తల్లుల సమక్షంలో చిన్నారులకు ప్రీస్కూల్ సర్టిఫికెట్లను అందచేశారు. అంగన్వాడి లో ప్రభుత్వం తీసుకు వచ్చిన విప్లవాత్మకమైన మార్పుల్లో భాగంగా అంగన్వాడీల్లో ప్రతి రోజులు చిన్నారులు నేర్చుకునే విద్యాబుద్ధుల వివరాలను తల్లులకు అర్థమయ్యేలా నేడు సమావేశాన్ని నిర్వహించినట్లు సిడిపిఓ సముద్రవేని తెలిపారు. లేడు పంపిణీ చేసిన సర్టిఫికెట్స్ చిన్నారి జనన ధ్రువీకరణకు కూడా గుర్తింపు ఉంటుందని ఆమె చెప్పారు. అంగన్వాడీల్లో ప్రభుత్వం తీసుకు వచ్చిన విప్లవాత్మకమైన మార్పుల్లో భాగంగా చిన్నారి శారీరిక ఎదుగుదల, బ్రెయిన్ డెవలప్ మెంట్ కు అనేక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు సిడిపిఓ సముద్ర వేణి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మోటార్లకు నీటి మీటర్లు వద్దు అని రైతులు ఆందోళన



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి జూన్10:వ్యవసాయ మోటార్లకు నీటి మీటర్లు పెట్టొద్దని డిమాండ్ చేస్తూ గన్నవరం విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు ధర్నా చేశారు ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా నాయకుడు సూరగాని సాంబశివరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం మొట్టమొదట అనుసరిస్తుందన్నారు. ప్రజలంతా ఐక్యంగా వ్యతిరేకించాలన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులను దివాలా తీసే విధానాలు తీసుకువచ్చి రైతు మెడకు ఉరి తాడు వేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చే ప్రతి విధానాన్ని మొదట మన రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అనురిస్తుందన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను ప్రజలంతా ఐక్యంగా వ్యతిరేకించాలని అన్నారు. రైతులను, వ్యవసాయ కార్మికులను ,కార్మిక వర్గాన్ని రక్షించుకోవాలంటే ప్రజా సంక్షేమ ప్రభుత్వం కావాలన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లిస్తాను అని హెచ్చరించారు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అధిక ధరలతో ప్రజలు సతమతమవుతుంటే దేశానికి అన్నం పెట్టే రైతన్నను నడ్డివిరిచే విధానాలు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తుందాన్నారు. ఇటువంటి ప్రభుత్వాలు సాగనంపాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కైలే ఏసుదాసు, శ్రీమన్నారాయణ, మిరప నాగేశ్వరావు,రాంబాబు పాల్గొన్నారు.

## నందమూరి బాలకృష్ణకు ఘనంగా 62వ జన్మదిన వేడుకలు



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి జూన్10:తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నటసింహం స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి వారసుడు నటరత్న నందమూరి బాలకృష్ణ గారికి హృదయ పూర్వక జన్మదినశుభాకాంక్షలు తెలియజేసిన తెలుగు యువత సభ్యులు మరియు అభిమానులు తెలుగు యువత అధ్యక్షుడుకలపాలసూర్యనారాయణ (పింకు) మాట్లాడుతూ బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ కట్టి ప్రతి సంవత్సరం కొన్ని వేల మందికి క్యాన్సర్ పేషంట్స్ కి ఉచితంగా వైద్య సేవ చేస్తున్న బాలకృష్ణ గారు ఇలాంటి పుట్టిన రోజులు ఎన్నో జరుపుకోవాలని కోరుకుంటూ,మరెన్నో సేవా కార్యక్రమాలు ప్రజలకి అందించాలని ఆశిస్తున్నాం అని అన్నారు అనంతరం బాపులపాడు మండలం హనుమన్ జంక్షన్ కూడలి లో మండల తెలుగు యువత కలపాల సూర్యనారాయణ (పింకు) అధ్వర్యంలో లో కేకు కటింగ్ చేసి మజ్జిగ ప్యాకెట్ లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమం లో మాజీ జెడ్పీటీసీ సభ్యులు వేగిరెడ్డి పాప రావు తెలుగు యువత ప్రధాన కార్యదర్శి దాన్నే రంజిత్ పలువురు అభిమానులు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు..

## ఎమ్మెల్యే , ఎంపీ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు: నరసరావుపేట హులేమల అగ్రహారం



నరసరావుపేట. జూన్ 10. (ప్రజాపాలన ప్రతినిధి) :నరసరావుపేట పట్టణం లో ప్రకాష్ నగర్ ఈద్గా గ్రౌండ్ లో హుస్మనే ఘన్ని మజీద్ లో శుక్రవారం హితేహద్దుల్ ఉలేమా ఉల్ ఆయుమా ఆధ్వర్యంలో సమావేశం జరిగింది, ఈ సమావేశం లో నరసరావుపేట ఉలేమా అధ్యక్షులు రఫీ మౌలానా గారు మాట్లాడుతూ 2019, ఎన్నికలలో ఉలేమాలకు ఇచ్చిన హామీలు ఇప్పటి వరకు నెరవేర్చలేదు అని అగ్రహారం వ్యక్తం చేశారు అప్పటి ఎన్నికలలో స్థానిక %మీూా% మరియు %వ్రీ% లు మాతో సమావేశం పెట్టి మీరు మాకు సహకరించండి మేము గెలిచిన వెంటనే నరసరావుపేట లో వున్నా మజీద్ లను %ూజ% లు పెట్టిస్తాం ప్రతి మజీద్ మరమ్మతుల కోసం 3లేక 4లక్షల రూపాయలు కేటాయించి ఆ నిధులతో మజీద్ మరమ్మతులు చేయించు కుంటారు గానీ ఉలేమా మౌలానా తదితరులకు రెండు సెంట్ల భూమి తో పట్టు డబల్ బెడ్ రూములో కట్టిస్తాను నిరుపేద ముస్లిం లకు దులాహ్నా పథకం క్రింద లక్ష రూపాయలు ఇస్తాను ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేస్తాము అని తెలిపి, ఇప్పటి వరకు ఏ ఒక హామీ కూడా నెరవేర్చలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు అలాగే నరసరావుపేట పట్టణం లో గత టీడీపీ హయాంలో ముస్లిం విద్యార్థుల కోసం మూలకలూరు వద్ద నిర్మాణం పూర్తి చేసుకుని మూడు సంవత్సరలు అయినా నేటి వరకు ప్రారంభం చేయకుండా ఆ హాస్టల్ లను వేరే శాఖ ను కేటాయించాలని చూస్తూవుంటే మేము మౌనం గా ఉండాలిమని అలాగే అంజుమన్ కమిటీ లో మీ ఉలేమాలకు ప్రధానత ఇస్తాం అని చెప్పి మాతో సంప్రదించకుండానే కమిటీ ఏర్పాటు చేయటం చూస్తుంటే మాకు ఎంత గౌరవం ఇస్తున్నారో అర్థం అవుతుంది అని తెలిపారు మా ఉలేమాలకు ఇచ్చిన హామీలు మీరు నెరవేర్చకపోతే మా భవిష్యత్తు కార్యాచరణ రూపందించుకుని తగిన సమయంలో సారైనా నిర్ణయం తీసుకొని బుద్ధి చెప్తాము అని తెలిపారు మా ముస్లిం లకు స్థానిక %మీూా వ్రీ% గార్లు చేస్తున్న మోసం పై మేము ముస్లిం సమాజాన్ని చైతన్య%శీ% చేసి వారి ఓట్ల ద్వారా మీకు బుద్ధి చెప్తాము అని తెలిపారు ఈ కార్యక్రమం లో నరసరావుపేట లో వున్నా కమిటీ సభ్యులందరు పాల్గొన్నారు.

## పల్నాడు వైసిపి ఎమ్మెల్యేల ప్రోత్సాహంతోనే హత్యలు

### జల్లయ్య యాదవ్ కుటుంబాన్ని పరామర్శించిన కడప జిల్లా టిడిపి నాయకులు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 10. (ప్రజాపాలన ప్రతినిధి) :గురజాల,మాచర్ల నియోజకవర్గాల్లో ఇప్పటివరకు జరిగిన 15 మంది హత్య వెనక ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేల ప్రోత్సాహం ఉందని కడప జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు మేకల బాబు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి పి సుధాకర్ యాదవ్ లు ఆరోపించారు. శుక్రవారం బల్లాపల్లి మండలం రావులాపురం గ్రామాన్ని సందర్శించి జల్లయ్య యాదవ్ భార్య నాగలక్ష్మి,తల్లిదండ్రులు పెద్ద రాములు, అంజమ్మ కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు. పల్నాడు జిల్లాలో 9మంది టిడిపి నాయకులను వైసిపి గుండాలు పొట్టన పెట్టుకున్నారని దేనికి జగన్ రెడ్డి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. చంద్రయ్య హత్య మరవకముందే టిడిపి నాయకుడు జల్లయ్య యాదవ్ ను అత్యంత కిరాతకంగా వైసిపి గుండాలు హత్య చేయడం దుర్మార్గమన్నారు. బీసీ నాయకులను టార్గెట్ చేసి వైసీపీ ప్రభుత్వం హత్యా రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. గ్రామం నుంచి విడిచివెళ్లిన జల్లయ్య యాదవ్ ను మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఇరు వర్గాల మధ్య రాజీ కుదిర్చి ఒక పథకం ప్రకారం హత్య చేయించారని ఆరోపించారు. పోలీస్ యంత్రాంగం రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడే ప్రజలకు రక్షణ కల్పించాల్సి ఉంది పోయి కొందరు పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తూ ఇటువంటి దమనకాండలను ప్రోత్సహించడం సరికాదన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న హత్యా రాజకీయాలు అరాచక పాలన కు అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని, మానవ హక్కుల కమిషన్, బీసీ కమిషన్ కలగజేసుకుని కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. బీసీలను గుర్తించి పెద్దపీట వేసింది టీడీపీ అని ఎన్నడూ ఇలాంటి ఫ్యాక్షన్ రాజకీయాలను ప్రోత్సహించ లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి బీసీ సెల్ కార్యదర్శి బోయలకుంట్ల శ్రీనివాస్, రాష్ట్ర ఐటి టీడీపీ అధికార ప్రతినిధి కొండపల్లి ఉమాకాంత్, మైదుకూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు పి.మునయ్య, కడప జిల్లా కార్యదర్శి కోదండరాం, మైదుకూరు మాజీ సర్పంచ్ నాగ మోహన్, సీనియర్ న్యాయవాది పోట్లూరి సైదారావు, మీసాల మురళీ కృష్ణ యాదవ్, పాలేపొగు బాల గురవయ్య,బొల్లాపల్లి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెండో వార్డులో మునిసిపల్ కమిషనర్ జయరామ్ పర్యటన



నందిగామ జూన్ 10 ప్రజాపాలన ప్రతినిధి: పట్టణం లోని రెండో వార్డులో కమిషనర్ జయరామ్ పర్యటిం చారు ఈ పర్యటనలో భాగంగా ప్రజలతో మమేకమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఖాళీ స్థలాలు చెత్త వేయరాదని చూచించారు దోమలు వ్యాపించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భం గా తెలిపారు దోమలు వ్యాప్తి చెందకుండా బ్లీచింగ్ చల్లించారు ప్రజలు ప్లాస్టిక్ ను పారద్రోలాలని గుడ్డ సం చు లు వాడాలని సూచించారు ఈ కార్యక్రమంలో శా నిటరీ ఇన్స్పెక్టర్ శివప్రసాద్రెడ్డి సచివాలయ ఉద్యోగు లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## పల్లెలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలి



భీమవరం, జూన్ 10 (ప్రజాపాలన ప్రతినిధి) :పల్లెల్లో సంపూర్ణ పారిశుధ్యం లక్ష్యంగా మెరుగైన పారిశుద్యం నిర్వహణపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి జిల్లా పంచాయతీ అధికారి, ఈఓపిఆర్డి లతో సమావేశమై పారిశుధ్యం, పంచాయతీ రాజ్ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిశుభ్రత, స్వచ్ఛ సమ్మేళనం, పచ్చదనం ప్రజల ఆరోగ్యానికి దిక్సూచి అని పేర్కొన్నారు. మెరుగైన పారిశుద్య నిర్వహణతో కూడిన ఆరోగ్యవంతమైన సమాజాన్ని రూపొందించడమే లక్ష్యంగా ఈఓపిఆర్డిలు పనిచేయాలన్నారు. పరిశుభ్రత పట్టణాలకే పరిమితం కాకుండా గ్రామ ప్రాంతాల్లో కూడా కంటికి కనిపించేలా పారిశుధ్యం పరిస్థితులు ఉండాలని ప్రతి 200 నుంచి 250 కుటుంబాలకు ఒక క్లాప్ మిత్ర ఉండేలా చూడాలన్నారు. ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్, సమగ్ర ద్రవ్యవ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఇందుకు అవసరమైన షెడ్ల నిర్మాణం వేగవంతం చేయాలన్నారు. అవసరమైన చోట్ల స్థల గుర్తింపును వచ్చే వారంలోపుగా పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో ప్రతి ఇంటినుంచి వచ్చిన పొడి చెత్త నిర్వహణకు ప్రతి గ్రామంలో ఒక ప్రదేశాన్ని గుర్తించి కేటగిరీలవారీగా చెత్తను విభజించి చెత్తను కొనుగోలు చేసే వారి ద్వారా కనీసం 24 గంటల నుండి 48 గంటల లోపుగా తరలించాలని వర్మి కంపోస్టు తయారు చేయడంలో ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అమృత సరోవర్ క్రింద చెరువుల అభివృద్ధి కి చర్యలు తీసుకోవాలన్నారు. విధులలో అలసత్వాన్ని విడనాడి కాలానుగుణంగా నైపుణ్యాన్ని మెరుగు పరుచుకుని పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్షలో డిపిఓ శ్రీమతి ఎం.నాగలత, జిల్లాలోని ఈవోపీఆర్డీ లు, తదితరులు పాల్గొన్నారు.

## అండర్ టన్నెల్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గ్రంధి



భీమవరం, జూన్ 10 (ప్రజాపాలన ప్రతినిధి) : పట్టణంలోని గరగపర్రురోడ్డులో విజయలక్ష్మి థియేటర్ వద్ద జరుగుతున్న అండర్ టన్నెల్ పనులను ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అండర్ టన్నెల్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని దాదాపుగా రెండు నెలల్లో పనులు పూర్తికావొచ్చని ఆయన తెలిపారు. పట్టణంలో ప్రధాన ట్రాఫిక్ సమస్యగా ఉన్న ఈరైల్వే గేట్ స్థానంలో అండర్ టన్నెల్ నిర్మించడం వల్ల ట్రాఫిక్ సమస్య పరిష్కారమవుతుందని రైల్వేగేటు పడిన సమయంలో వాహనదారులు పడుతున్న ఇబ్బందులు తొలగుతాయని అన్నారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారాన్ని దృష్టిలో పెట్టుకుని పట్టణంలో ఉన్న రైల్వేగేట్ల స్థానంలో అండర్ టన్నెల్స్ నిర్మిస్తున్నామన్నారు. తాజాగా నర్సింహపురం, కోడవల్లి, ఉండిరోడ్డు, బైపాస్ రోడ్డు రైల్వేగేటు స్థానాల్లో అండర్ టన్నెల్ నిర్మించాలని ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. త్వరలోనే వీటికి అనుమతి వస్తుందని ఆయన 0 ఆశాభావం వ్యక్తంచేశారు. భీమవరం పట్టణం జిల్లాకేంద్రం కావటంతో పట్టణానికి నిత్యం ప్రజల తాకిడి ఎక్కువగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో ఈ తాకిడి మరింత ఎక్కువ అవుతుందని, అందుకే ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపిపి పేరిచర్ల విజయనరసింహ రాజు, రైల్వే కాంట్రాక్టర్ కోటేశ్వరరావులు పాల్గొన్నారు.

## ఎస్టియు ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమం




గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి జూన్10: ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యధిక గ్రేడ్ పాయింట్లు సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థులకు గుడివాడ పట్టణం ఏ జి కే మున్సిపల్ పాఠశాల ప్రాంగణంలో ఎస్టియు ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పాఠశాలలో 550 కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులను అధ్యాపకులు అభినందించారు. గుడివాడ పురపాలక సంఘ పాఠశాలల చరిత్రలో తోట పూర్ణిమ అనే విద్యార్థిని తొలిసారి 588 మార్కులు సాధించడం ఉపాధ్యాయ వర్గాలకు గర్వకారణమని ఎస్టియు రాష్ట్ర కార్యదర్శి బి చంద్రశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. పట్టణంలోని 13మంది మున్సిపల్ పాఠశాలల విద్యార్థులు 550కు పైగా మార్కులు సాధించడం మంచి విషయమని, ఇదే స్ఫూర్తితో వచ్చే ఏడాది ప్రతి పాఠశాలలో నూరు శాతం ఉత్తీర్ణత వచ్చేలా కృషి చేస్తానని మున్సిపల్ మేనేజర్ మట్టా రాజా పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు నగదు పురస్కారాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు ఉపాధ్యాయ సంఘ నాయకులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మౌలికాంశాలు మరచి మౌలిక వసతులు కల్పించారు

**డా. యం. సురేష్ బాబు, రాష్ట్ర అధ్యక్షులు, ప్రజా సైన్స్ వేదిక**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ప్రభుత్వ విద్యారంగంలో పలు మార్పులు చోటుచేసుకున్నాయి. నగదు బదిలీ రూపంలో 'అమ్మ ఒడి' పథకం అమలు చేస్తున్నారు. 'జగనన్న విద్యా కానుక' అంటూ పిల్లలకు అవసరమైన సామాగ్రి అందించారు. దానికి తోడుగా 'నాడు- నేడు' పేరుతో పాఠశాలలను సుందరంగా తీర్చిదిద్దారు. రాష్ట్రంలో కొన్ని పాఠశాలలను ఎంపిక చేసి డెమో పాఠశాలలుగా అభివృద్ధి చేస్తుండగా, మొత్తం స్కూళ్లలో మూడోవంతు బడులు కొత్తరూపు సంతరించుకున్నాయి. మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేస్తున్నారు. ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యమిస్తున్న నేపథ్యంలో ప్రైవేటు పాఠశాలల మీద దాని ప్రభావం ఉంటుంది. చదువు అనే అస్త్రంతో పేదరికాన్ని జయించవచ్చు, పిల్లలకు ఇవ్వగలిగే ఆస్తి చదువే. పోటీ ప్రపంచంలో వారి కాళ్లపై వాళ్లు నిలబడడానికి చదువు ఉపయోగపడుతుంది. చెత్తా చెదారం, పిచ్చి మొక్కలతో నిండిపోయిన మైదానం, దుమ్ము కొట్టుకుపోయిన గోడలు, విరిగిపోయిన వాకిళ్ళు, కిటికీలు, పగుళ్లిచ్చిన పైకప్పు, నీళు లేని మరుగుదొడ్లు, కూర్చోవడానికి బెంచీలు కరువు, కిర్రు కిర్రుమని శబ్దం చేసే ఉపాధ్యాయుల చెక్క కుర్చీలు, నాలుగు పరీక్ష నాళికలు సైతం లేని సైన్స్ ల్యాబ్, ఇదీ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మొన్నటి దాకా ఉన్న పరిస్థితి. ఇప్పుడా పరిస్థితి పూర్తిగా మారిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన బడి నాడు-నేడు కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలలు కళకళలాడుతున్నాయి. రంగు రంగుల చిత్రాలతో అల్లంత దూరం నుంచే ఆకట్టుకుంటున్నాయి. సకల సౌకర్యాలతో కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా రూపు మార్చుకున్నాయి. ఇప్పటికే చాలా గ్రామాల్లో రూపు మారిపోయి కొత్త శోభ సంతరించుకున్నాయి. పట్టణాల్లో ఉండి సొంత గ్రామాలకు వెళ్లిన వారికి తాను చిన్నప్పుడు చదువుకున్న బడి ఇదేనా అని అబ్బుర పరిచేలా ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి. ఇప్పటికే కొత్త పథకాల కారణంగా కొందరు విద్యార్థులు ప్రభుత్వ బడుల వైపు మొగ్గు చూపుతున్నారు. ఇంగ్లీష్ మీడియం, నాడు-నేడు నిధులతో ఆధునిక హంగులు సమకూరితే మరింత మంది అటు వైపు మళుతారనే అంచనాలు పెరుగుతున్నాయి. అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా మారింది ప్రభుత్వ విద్య. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఎక్కువ శాతం బహుజనుల పిల్లలు. రెక్కాడితే కాని డొక్కాడని వారి పిల్లలను ప్రభుత్వ బడుల్లో విద్యనభ్యసిస్తున్నారు. ఈ సంవత్సరం పదవ తరగతి ఉత్తీర్ణులు కాని విద్యార్థులు ఎక్కువ శాతం వెనుకబడిన, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు అధికంగా ఉన్నారు. దీనికి ప్రధాన కారణం పిల్లలు ఉత్పత్తి కులాల నుండి వచ్చిన వారు గత రెండు సంవత్సరాలుగా బోధన లేకపోవడం, అలాగే పఠనా సామర్థ్యాలు సన్నగిల్లడం ప్రధాన కారణం.సంవత్సరాల కొద్దీ పుస్తక పఠనం, లేఖనము అలవాటు లేకపోవడం, ఎప్పుడూ ఆన్లైన్ క్లాస్. పిల్లలకు పుస్తక పఠనం పై ఆసక్తి పెంచి చిన్న చిన్న కథలు చదివి వినిపిస్తుండాలి. బాల సాహిత్యానికి సంబంధించిన ఆసక్తికర పుస్తకాలను కూడా వారి చేత చదివించాలి. ఇలా చేయడం వల్ల పిల్లలు తమకు తెలియకుండానే పుస్తకాల పట్ల ఆకర్షితులవుతారు. పుస్తక పఠనం ద్వారా కొత్త కొత్త పదాలను నేర్చుకుంటారు. కొత్త విషయాల్ని తెలుసుకుంటారు. వాళు పెద్దయ్యేకొద్దీ పుస్తకాలు వారికిచ్చి చదివించడం అలవాటు చేయాలి. పాఠశాల స్థాయిలోనే యువ మేధస్సులను ఉత్తేజపరిచి వారిలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి తద్వారా ప్రతి పాఠశాల నూతన ఆవిష్కరణల వేదికగా రూపొందించాల్సిన ఆవశ్యకత నేటి సాంకేతిక యుగంలో ఎంతైనా ఉంది. ప్రస్తుతం పాఠశాలలో ఉన్న ప్రయోగశాలలు సంప్రదాయ పాఠ్యాంశాలకు అనుగుణంగా రూపొందించినవే కాని ప్రస్తుతం ఉన్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా మాత్రం లేవు. చాలా పాఠశాలల్లో ప్రయోగశాలలే లేవు. ఇంటర్మీడియేట్ కళాశాలల్లో సైతం ప్రయోగ శాలలు లేకుండానే ప్రయోగ పరీక్షల్లో మార్కులు వేసి విద్యార్థుల్ని ఏమరుస్తున్నారు. ఈ విద్య సంవత్సరం అన్ని ప్రైవేటు పాఠశాలలు జూమ్, మైక్రోసాఫ్ట్, గూగుల్ ఇలా ఏదో ఒక వీడియో కాలింగ్ ప్లాట్ ఫాం ద్వారా పిల్లలకు పాఠాలు బోధించారు. పదో తరగతి విద్యార్థుల పరీక్షలు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఆన్ లైన్ తరగతులు నిర్వహించినా ఫలితం లేదు. చాల వరకు విద్యార్థులకు ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ లేక పోవడం, సమాన విద్యావకాశాలు లేకపోవడంతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు వెనుకబడ్డారు. ఇక కార్పొరేట్ పాఠశాలల విషయానికొస్తే, దాదాపు విద్య సంవత్సరం మొదలైనప్పటి నుండి పాఠశాలలు పిల్లలకు ఆన్ లైన్ తరగతులు నిర్వహిస్తున్నాయి. గత రెండు సంవత్సరాలుగా లాక్ డౌన్ నేపథ్యంలో పిల్లలు పూర్తిగా ఇళ్లకే పరిమితమయ్యారు. దీంతో టీవీలకు, మొబైల్ ఫోన్లకు అతుక్కుపోతుంటారు. అన్ని రోజుల పాటు పిల్లలు పూర్తిగా చదువుకు దూరమైతే తర్వాత ఇబ్బందులు ఎదుర్కోవాలి, అందుకే వారిని ఏదో రకంగా కాసేపు చదువుపై దృష్టి పెట్టేలా ప్రోత్సహించేందుకు వీడియో కాలింగ్ అప్లికేషన్ల ద్వారా బోధన సాగిస్తున్నారు. ఈ సంవత్సరం వారికి కొత్తగా ఎటువంటి పాఠాలు చెప్పలేదు. పాతవే మరోసారి గుర్తు చేస్తూ వారి సందేహాలను తీర్చే ప్రయత్నం చేశారు. వివిధ రకాల వీడియో కాలింగ్ అప్లికేషన్లను ఉపయోగిస్తూ పాఠాలను బోధించే ప్రయత్నం చేస్తున్నారు. నోట్సులు కూడా స్వయంగా ప్రిపేర్ చేసి వాట్సాప్ ద్వారా షేర్ చేస్తూ పిల్లలకు ఓ రకంగా పాఠశాల జరుగుతోందన్న వాతావరణాన్ని కల్పించారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో ఉన్నంత సౌలభ్యం ప్రభుత్వ పాఠశాలల విషయంలో ఉండదు. అదీగాక ఎక్కువ మంది గ్రామీణ విద్యార్థులే ఉంటారు కనుక వీరు పబ్లిక్ బ్రాడ్ కాస్టర్స్ ద్వారానే పాఠాలు చెప్పాలి. చాల ప్రభుత్వ పాఠశాలల్లో కరెంటు లేదు ఇక డిజిటల్ క్లాసులు కావాలంటే కేబుల్ టీవీ, ఇంటర్నెట్ సదుపాయం, ట్యాబ్ సౌకర్యం పేద మధ్యతరగతి పిల్లలకు ఎలా వస్తుంది. ఆన్ లైన్ బోధన విధానం పేద ధనిక వర్గాలకు చెందిన పిల్లల్లో అంతరాలను పెంచుతుంది. ఆన్లైన్ క్లాసులకు పర్యవేక్షణ లేక విద్యార్థులు పెడదారి పడుతున్నారు. ఉత్పత్తి కులాలకు చెందిన పిల్లలు, చిరు వ్యాపారస్తుల, చిల్లర వర్తకులు, సంచార జీవనం జరిపే కుటుంబాలకు చెందిన పిల్లలకు ఆన్లైన్ విద్య శాపంగా మారింది. ఇక అధ్యాపకులకు బోధనా సామర్థ్యాలు లేకపోవడం ప్రధాన కారణం. విద్యాబోధనలో ప్రతి ఉపాధ్యాయుడికి విద్యాలక్ష్యాల వర్గీకరణ గురించిబీ గమ్యాలు, ఉద్దేశాలు, లక్ష్యాలు అనే పదాల గురించి అవగాహన ఉండటం ఎంతైనా అవసరం. ఎందుకంటే విద్య అనే త్రిధ్రువ ప్రక్రియలో మొదటి సోపానం బోధనా లక్ష్యాలను రూపొందించడం. రెండో సోపానం అభ్యసనాను భవాలను కల్పించడం, మూడోది ప్రవర్తనా మార్పులను మూల్యాంకనం చేయడం. ఎప్పుడో ముప్పయి సంవత్సరాల క్రిందట ఇంటర్మీడియట్, డిగ్రీ లో ఇంగ్లీష్ పేపర్ పాసు కావడానికి బూన్ గైడ్ చదివి ముప్పై ఐదు మార్కులు తెచ్చుకున్న వారు పునశ్చరణ తరగతులు, ఓరియెంటేషన్ లేక ఆంగ్ల మాధ్యమంలో బోధన ఎలా సాధ్యపడుతుంది? ఇక ప్రతి గ్రామంలో, మండలంలో కుల సంఘాలు, అనుబంధ సంఘాల నాయకులకు కొదవలేదు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు తొంభయ్ శాతం మన వారే అయినప్పుడు ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలన్న స్పృహ మన నాయకులకు లేకపోవడం చింతించాల్సిన విషయం. విద్య ద్వారానే తమ జీవితాలు బాగుపడతాయి అన్న డా అంబేద్కర్ మాటలను నిజం కావాలంటే ప్రభుత్వ బడులు బాగుపడాలి, అందులో బోధనా సామర్థ్యాలు మెరుగుపడాలి, విద్యార్థులు రేపటి పౌరులు గా ఉత్తమ సమాజం వైపు అడుగు వేయాలి.

# పరిపాలనను ప్రజలకు చేరువ చేసాం: చీఫ్ విప్ ముదునూరి



నరసాపురం, జూన్ 10 (ప్రజాపాలన ప్రతినిధి) : పరిపాలనను ప్రజలకు చేరువచేశామని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. శుక్రవారం పట్టణంలోని 19 వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు పాల్గొన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకుంటూ వారికి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన 10 లక్షల రూపాయల నిధులతో ఎరుకలవారివీధి ఇరువైపులా సిసి డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. తదుపరి 4 లక్షల 10 వేల రూపాయల నిధులతో ఎరుకుల వారి వీధి డయా హెచ్.డి.పి.ఇ పైపులైను సప్లయి, డెలివరీ, జాయింటింగు పనులకు శంకుస్థాపన చేసారు. 1 లక్షా 50 వేల రూపాయల నిధులతో తిరుమాని మృత్యుంజయ ఇంటివద్ద నుండి ఏలూరి సుజాత ఇంటి వరకు జక్కంవారి వీధి సైడు క్రాస్ రోడ్ సిసి డ్రైన్ నిర్మించే పనులకి శంకుస్థాపన, 13 లక్షల 40 వేల రూపాయల నిధులతో పాలపర్తి సుభాష్ చంద్రబోస్ ఇంటి నుండి జక్కం రామకృష్ణ ఇంటి వరకు సిసి రోడ్డు మరియు సిసి డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. అనంతరం ఆయన వార్డు అభివృద్ధిపై మండల, మున్సిపల్ అధికారులు, వాలంటీర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా పరిపాలనను ప్రతి కుటుంబానికి తీసుకువెళ్ళి సంక్షేమ పథకాలు ప్రజల గడపకు చేరుస్తున్నామని అన్నారు. పుట్టిన బిడ్డ నుంచి పండు ముసలి వరకు ప్రభుత్వం నుంచి ఏదో ఒక విధంగా లబ్ధి పొందుతున్నామని ప్రజలు ప్రభుత్వ పథకాల పట్ల సంతృప్తిని కనబరుస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజ్, శానిటేషన్, విద్యుత్, నాడు నేడు పాటశాలలు తదితర అంశాలపైన పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రసాదరాజు అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, ప్రజాప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అడ్మినిస్ట్రేషన్ సక్రమంగా జరిగితే అన్ని సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రజలందరికీ సక్రమంగా అందుతాయని ఆయన అన్నారు. అధికారులు, వాలంటీర్లు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని, గృహ నిర్మాణాల లబ్ధిదారులతో మాట్లాడి వేగంగా ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా తమవంతు కృషి చూపించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లాబత్తుల రవికుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ జయరాజు, పార్టీ నేతలు బర్రి శంకర్, భూసారపు జయప్రకాష్, కౌన్సిలర్ కేసరి గంగరాజు, పప్పుల రామారావు, బులిమస్థాన్, కావలి నాని, మావూరి సత్యనారాయణ, గోరు సత్తిబాబు, పాలపర్తి బోస్, అల్లం శ్రీను, దేవరపు సాయి, శీలం కరుణ, పోలిశెట్టి నాగు, కేసరి నాని, మంగిన రాజు, తోట అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# అను సీతామాలక్ష్మి సూపర్ స్పెషాలిటీ

# ఆసుపత్రి శంఖుస్థాపన కార్యక్రమంలో యార్లగడ్డ వెంకట్రావు



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి జూన్10:గత అసెంబ్లీ ఎన్నికల్లో ఒక విలన్ తో పోటి చేశానని అతన్ని పార్టీలోకి తీసుకునే సమయంలోవ్యతిరేకించాను ప్రతిసారి నేను అధిష్టానం తో పోరాటం చేయలేనని గన్నవరం నియోజకవర్గ వైకాపా నాయకులు యార్లగడ్డ వెంకట్రావు ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ పై హాట్ కామెంట్స్ చేశారు బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్ లో దుట్టా రామచంద్రరావు అహ్వానం మేరుకు అను సీతామహాలక్ష్మీ సూపర్ సెష్పాలిటి ఆసుపత్రికి శంకుస్థాపన కార్యక్రమంలో యార్లగడ్డ పాల్గొన్నారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ నేను నిత్యం కార్యకర్తలతో అందుబాటులో ఉన్నాను. వారు ఏ శుభ అశుభ కార్యక్రమాలకు అహ్వానించిన పాల్గొంటున్నాను అన్నారు నా వ్యక్తిగత పని మీదా ఒక 6 నెలల అమెరికా వెళ్లాను ఆసమయంలో ఎంతోమంది నాపై దుష్ప్రచారం చేశారన్నారు వచ్చే ఎన్నికల్లో ఎవరు పోటి చేసేది అనేది అధిష్టానం నిర్ణయస్తుందని ఉహగానాలు అనవసరమని కొట్టిపడేశారు జగన్మోహన్ రెడ్డి నాకు కెడిసిసి ఛైర్మన్ పదవి ఇచ్చారు. 11 నెలలు పాటు కష్టపడి పనిచేసి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి 43శాతం వృద్ధి సాధించే విధంగా కృషి చేశానన్నారు నాకు ఏదైనా బాధ్యత ఇస్తే పని చేసి చూపిస్తాం ఇవ్వకుండా ఏలా పనిచేసిదని అన్నారు నాపై ఎంతో మంది ప్రచారం చేస్తున్నారు వాటి అన్నింటికీ సమాధానం చెప్పలేను అన్నారు నేను నియోజకవర్గ ఇంచార్జి ఉన్నప్పుడు ఒక తట్టమట్టి తవ్వలేదు కనీసం ఒక్క పైసా అవినీతి కి పాల్పడలేదు. మట్టి తవ్వినట్లు నిరూపిస్తే దేవుడు దగ్గర ప్రమాణం చేయటానికి నేను సిద్ధం రాజకీయ చేయాల్సిన సమయంలో రాజకీయం చేస్తాను వచ్చే ఎన్నికల్లో ఎక్కడ నుంచి పోటి చేస్తారు. ఏ పార్టీ నుంచి బరిలో దిగుతారని నా పై ఇంతమంది ప్రచారం చేస్తున్నారు కాబట్టే నా ఇమేజ్ బాగా పెరిగింది అనుకుంటున్నాని యార్లగడ్డ వెంకట్రావు అన్నారు.

## బాపట్ల టౌన్ పోలీస్ వారు హెచ్చరిక




బాపట్ల జిల్లాప్రజా పాలన ప్రతినిధి: బాపట్లలో యాక్సిడెంట్ ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్ ప్రదేశాలను గుర్తించిన బాపట్ల టౌన్ పోలీస్ వారు. బాపట్ల చీల్ రోడ్డు. మూర్తి నగరం. ఆర్టీసీ డి.పో రోడ్డు. ఇండియన్ గ్యాస్ గోడం సూర్యలంక రోడ్డు మలుపు వద్ద. విలియం బూత్ కాలేజీ... ఈ ప్రదేశాలను పోలీసు వారు గుర్తించి ప్రమాదాలు జరుగు. బ్లాక్ స్పాట్ బోర్డులను ఏర్పాటు చేయడం జరిగినది. వాహనదారులు గమనించగలరు.

## డాక్టర్ పై చర్యలు తీసుకోండి... కంటి చూపు లేకుండా చేశాడు

**బిఎస్పీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు బుదాల**



పల్నాడు జిల్లా .నరసరావుపేట.జూన్ 10.(ప్రజాపాలన ప్రతినిధి) :కంటి చూపు లేకుండా చేశారు డాక్టర్ పై చర్యలు తీసుకోవాలి అని పల్నాడు జిల్లా బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు బుదా ల బాబురావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు.వినుకొండ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దస్తగిరి నిర్వాకం కంటికి పొర వచ్చిందని హాస్పిటల్ కి వెళ్తె తన నిర్లక్ష్యం తో కంటిచూపుని పోగొట్టిన వైనం బహుజన్ సమాజ్ పార్టీ ఆశ్రయించిన బాదిత మహిళాలి లిన్యాయం లిజరిగేంత వరకు పోరాటం చేస్తామన్న (%దీగ్రా%) పలనాడు జిల్లా అద్యక్షులు బూదాలబాబూరావు ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ కన్ను సుక్కడాల తీయాలని యాభై రోజుల క్రితం దస్తగిరి హాస్పిటల్ కి వచ్చిన వినుకొండ మండలం నాగులవరం కి చెందిన జంగాల లాలూ.లాలూ ఎడమ కంటికి అదే రోజు ఆపరేషన్ చేసిన డాక్టర్ దస్తగిరి.ఆపరేషన్ వికటించి తన చూపును కోల్పోయిన మహిళతన డాక్టర్ దస్తగిరిని గ్రామ పెద్దలతో కలిసి ప్రశ్నించిన లాలూ భర్త.యాభై వేలు ఇస్తాను తీసికొని వెళ్ళండి అని లేదంటే నీకు దిక్కున్న చోట చెప్పుకోండని డాక్టర్ దస్తగిరి బెదిరించాడని బాధితురాలు లాలూ,భర్త పిచ్చయ్య ఆరోపణ.న్యాయం చేయాలని కలెక్టర్ కార్యాలయం కి బహుజన్ సమాజ్ పార్టీ నాయకులతో కలసి వచ్చిన భార్యాభర్తలు ఈసందర్భంగా%దీగ్రా% పలనాడు జిల్లా అద్యక్షులు బూదాలబాబూరావు మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వైద్యం చేసి జంగాల లాలూ కంటి చూపు పోగొట్టిన డాక్టర్ దస్తగిరి పై చర్యలు తీసుకోవాలని అతని హాస్పిటల్ లైసెన్సు రద్దుచేసి హాస్పిటల్ సీజ్ చేసి అతని అరెస్ట్ చేసి జైలు కు పంపిచి ఆ కుటుంబానికి న్యాయం చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈమే కాకుండా ఇంకా25 మంది డాక్టర్ దస్తగిరి వలన చూపుకోల్పోయిన వారు ఉన్నారని బూదాలబాబూరావు తెలిపారు ఈ కార్యక్రమాలు నరసరావుపేట మండల అధ్యక్షుడు ప్రత్తిపాటి మరియదాసు నరసరావుపేట బీవిఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు బూదాలసామేలు, పాలకు మురళి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఎ జి పి గా నియమితులైన న్యాయవాది ఎం.ఎన్. ప్రసాద్ కి అభినందనలు తెలియచేసిన న్యాయవాద సంఘం మాజీ అధ్యక్షులు మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ దార చెన్నయ్య




వినుకొండ జూన్ 10 (ప్రజాపాలన ప్రతినిధి): వినుకొండ పట్టణం న్యాయవాదుల సంఘం భవనము నందు ఇటీవల ప్రభుత్వ ఎ జి పి గా నియమితులైన న్యాయవాది ఎం.ఎన్. ప్రసాద్ ను పిడుగురాళ్ల నుండి వచ్చిన న్యాయవాద సంఘం మాజీ అధ్యక్షులు మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ దార చెన్నయ్య సహ న్యాయవాదులు ఎం. శ్రీనివాసరావు, వి. రామకృష్ణ, కృపాకర్ లు స్వయంగా విచ్చేసి అభినందనలు తెలియజేస్తూ సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా న్యాయవాది వృత్తిలో ఉంటూ తోటి న్యాయవాదులకు సహాయ సహకారాలు అందిస్తున్న అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి యమ్ యన్ ప్రసాద్ కి ప్రభుత్వం వారు ఏ జి పి గా నియమించటం మంచి పరిణామమని అలానే ఆయన మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమములో వినుకొండ కు చెందిన స్థానిక సీనియర్ న్యాయవాది పి. జె. లూకా. కాకాని నాగేశ్వరావు, దుగ్గిపోగు విజయ్ తదితర న్యాయవాదులు పాల్గొని సన్మానించారు.

## శ్రీ పార్వతి సమేత మల్లికార్జున స్వామి వార్ల నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ వేదవ్యాస్ , వైసీపీ ఎంపీ బాలశౌరి..



కృతివెన్ను 10 , 2022 ప్రజాపాలన :శుక్రవరంనాడు కృతివెన్ను మండలంలోని చిన్న గొల్లపాలెం గ్రామంలో శ్రీ పార్వతి సమేత మల్లికార్జున స్వామి వార్ల నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని, ప్రత్యేక పూజా కార్యక్రమలు నిర్వహించిన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ వేదవ్యాస్ , వైసీపీ ఎంపీ బాలశౌరి ఈ కార్యక్రమంల గ్రామ ప్రజలు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: ఆర్బీకె చైర్మన్ కావూరి రమణారెడ్డి



చీరాల, జూన్ 10, ప్రజాపాలన : రైతుల సంక్షేమవే వైసీపీ ప్రభుత్వలక్ష్యమని, రైతాంగ సమస్యల పరిష్కారానికి చీరాలఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తివైసీపీఇన్చార్జి కరణం వెంకటేష్‌లు చేస్తున్న కృషి అమోఘమని, వ్యవసాయసలహామండలి(ఆర్బికె) చైర్మన్ కావూరి రమణా రెడ్డి స్పష్టం చేశారు. చీరాల వ్యవసాయ సలహామండలి సమావేశం, స్థానిక ముస్లిం షాదీఖానాలో జరిగింది. రైతులకు , ప్రభుత్వం అందిస్తున్న రాయితీ, స్ప్రింక్లర్లు, పైపులు,తైవాన్ స్ప్రేయర్ విత్తనాలపంపిణీలను వివరించారు.సమావేశంలో చైర్మన్ రమణారెడ్డితో పాటు, వ్యవసాయశాఖ ఇంచార్జి ఏ డి సుమతి, ఆర్బికె బోర్డు సభ్యులు తేళ్ల మోషే,గుంటూరు వెంకటరావు, బుర్ల చిన్న వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ, ఏపీ చెస్ అకాడమీ ల సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత చెస్ శిక్షణా శిబిరం



చీరాల,జూన్10, ప్రజాపాలన : రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల మరియు ఆంధ్రప్రదేశ్ చెస్ అకాడమీ ల సంయుక్త ఆధ్వర్యంలో, ఉచిత చెస్ వేసవి శిక్షణా శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు, రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్ తెలిపారు. ఉచిత శిక్షణా తరగతులకు సంబంధించిన కరపత్రాలను, రోటరీ సామాజిక భవనంలో, రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షులు దోగుపర్తి వెంకటసురేష్,సెక్రటరీ పోలు దాసు రామకృష్ణ,ప్రముఖ సీనియర్ న్యాయవాది బండారుపల్లి హేమంత్ కుమార్,శ్రీమన్నారాయణల చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఆసక్తి కలిగిన విద్యార్థిని, విద్యార్థులు 6301336947 నెంబర్ కు సోమవారం లోపు తెలియజేసి, తమ పేర్లు నమోదు చేసికోవాలని వారు కోరారు.

## ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు

### ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



నరసరావుపేట.జూన్ 10.(ప్రజాపాలన ప్రతినిధి):ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలకు అందుతున్నాయని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం నరసరావుపేట నియోజక వర్గంలోని రొంపిచర్ల మండలం నల్లగార్లపాడు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పాల్గొన్న శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి .ఘన స్వాగతం పలికిన గ్రామ వాసులులి. భారత రత్న డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే. సెయింట్ పాల్ లూథరన్ చర్చ్ లో ప్రత్యేక ప్రార్థనలులి అనంతరం ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను వివరించిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి . ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రొంపిచర్ల మండలం లో అత్యధిక మెజార్టీ తెచ్చిన గ్రామం నల్ల గార్లపాడు అని అన్నారు. నల్లగర్లపాడు ఎస్సీ కాలనీలో 40 లక్షలతో సచివాలయం నిర్మించామని, 40 లక్షలతో సిసి రోడ్లను డ్రైనేజీలు నిర్మించామని తెలిపారు. కాలనీలో కొంత సైడ్ కాలవలు కావాలని అడిగారు అని వాటిని 12 లక్షల రూపాయలు మంజూరు చేసి వెంటనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీల కు అండగా ఉంటుందని అన్నారు. ఎస్సీ కాలనీలో ప్రజలందరూ ఘన స్వాగతం పలకడం ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్యే గోపిరెడ్డి అన్నారు. ప్రతి కుటుంబానికి రుణపడి ఉంటానని రానున్న ఎన్నికలలో జగన్మోహన్రెడ్డిని గెలిపించి మళ్ళీ ముఖ్యమంత్రిని చేయాలని అన్నారు. ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందు తున్నయని అమ్మబడి, చేయూత, రైతు భరోసా, వంటి పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు .ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## జనసైనికులకు సత్కరించిన బండ్రెడ్డి,బండి రామకృష్ణలు



మచిలీపట్నం టౌన్ 10 , 2022 ప్రజాపాలన : జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులుపవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదు ప్రక్రియలో క్రియాశీలక పాత్ర పోషించి పార్టీ అభివృద్ధికి విశేష కృషి జరిపిన జనసైనికులకు మచిలీపట్నం జనసేన పార్టీ కార్యాలయంలో ఇంచార్జ్ బండి రామకృష్ణ ఆధ్వర్యంలో ముఖ్య అతిధి జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామ్ చేతుల మీదుగా కె.మణిఖంట, వి.చిరంజీవి, ఎం.మైకేల్,వై.వాసు, బి.సుదర్శన్ ,పి.కుమారి,వి.వినయ్,జి.వాసుకె.మహేష్, వై.హేమశ్రీ, టి.యశ్వంత్, బి.కరుణాకర్, బి.వెంకటరమణ, ఎండి.బాషి,యం.పృధ్వీరాజ్, జి.తిమోతి, బి.నరేష్, యస్.వాకాలరావు, జె.సూర్య, టీ.రాజేష్, ఎం.రవి, వై.విష్ణు, కె.ఉదయ్, బి.గోపిచంద్, పి.రాము వీరిని సత్కరించి వారికి రాష్ట్ర పార్టీ కార్యాలయం నుండి వచ్చిన ప్రశంసాపత్రము మరియు ఇన్సూరెన్స్ కిట్లను అందచేశారు. వీర మహిళలను కార్పొరేటర్ పినిశెట్టి నాగ ఛాయాదేవి సత్కరించి ప్రశంసాపత్రం మరియు కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డిరామ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో పార్టీ పిలుపు మేరకు చేయాలని పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా అభినందనలు తెలిపారు. జనసేన పార్టీ మచిలీపట్నం ఇంచార్జ్ బండి రామకృష్ణ మాట్లాడుతూ కార్యకర్తల శ్రేయస్సు కొరకు రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తన సొంత నిధులతో ఇన్సూరెన్స్ పాలసిని ఏర్పాటు చేశారని జనసేనపార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు, మండల అధ్యక్షుడు గల్లా తిమోతి, జిల్లానాయకులు వంపుగడవల చౌదరి,జన్ను నాగరాజు, వేణు,మణి బాబు,శివ,వీరబాబు,శ్రీను,చంటి,నాగబాబు,మీరా,కృష్ణ,రాం జ్యోతి,వీరమహిళలు లక్ష్మీ, భవాని,రంగమణి పట్టణ మరియు మండలకమిటీ నాయకులు డివిజన్ ఇంచార్జిలు, సర్పంచులు వివిధ హోదాల్లో ఉన్న జనసేన పార్టీ ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ మూడు సంవత్సరాల పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయారు




మచిలీపట్నం 10 , 2022 ప్రజాపాలన :ప్రభుత్వ వైఫల్యాలపై ప్రశ్నించడానికి మీడియా తో పాటు సోషల్ మీడియాను కూడా టీడిపి పార్టీ శ్రేణులు విస్తృతంగా ఉపయోగించాలి.టీడిపి పార్టీ శ్రేణులకు లీగల్ గా ఏ సమస్య ఎదురైనా టీడిపి లీగల్ సెల్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి... టీడిపి మచిలీపట్నం పార్లమెంట్ అధ్యక్షుడు, మాజీ పార్లమెంట్ సభ్యుడు, కొనకళ్ల నారాయణరావు.తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ ప్రతినిధులతో తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం పార్లమెంట్ అధ్యక్షుడు, మాజీ పార్లమెంట్ సభ్యుడు, కొనకళ్ల నారాయణరావు శుక్రవారం మచిలీపట్నంలో ఆయన కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం పార్లమెంటు అధ్యక్షుడు, మాజీ పార్లమెంట్ సభ్యుడు, లికొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ.ప్రజా సమస్యలను, రాష్ట్రాభివృద్ధి ని పట్టించుకోని ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సర్కారు అని తూర్పారబట్టారు.10 వ తరగతి పరీక్షలలో ఫెయిల్ అయిన విద్యార్థులు ఆత్మబలిదానాలను చేసుకుంటున్నారు, విద్యార్థులు ఆత్మబలిదానాలు చేసుకోకుండా ధైర్యంగా ఉండాలన్నారు.నాడు-నేడు అంటే లక్షలాది విద్యార్థులు ఫెయిల్ కావడమేనా? వైసీపీ పాలనలో వైఫల్యాలతో రాష్ట్రంలో అభివృద్ధి లేదు రాష్ట్రం అన్ని రంగాలలో ఘోరంగా నష్టపోయింది, ఎక్కువమంది ప్రజలు ఈ వైసీపీ పాలనలో తీవ్ర అసంతృప్తితో ఉన్నారు అన్నారు.మరీ ముఖ్యంగా మధ్యతరగతి వర్గాల ప్రజలు, వ్యాపారులు, ఉన్నత వర్గాలు ధరల పెరుగుదలతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు అన్నారు.మరీ ముఖ్యంగా మధ్య తరగతి వారు అన్ని విధాలుగా అష్టకష్టాలు పడుతున్నారు.ఇప్పుడు విద్యారంగం కూడా టెన్త్ ఫలితాలతో బాగా వెనుకబడింది, ఈ ఫలితాలు విద్యార్థులు, ఉపాధ్యాయుల ఫెయిల్ కాదని వైసీపీ ప్రభుత్వమే ఫెయిల్ అయింది అన్నారు.తెలుగుదేశం పార్టీ శ్రేణులపై రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో అక్రమ కేసులు బనాయించారని, రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ శ్రేణులకు లీగల్ గా తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ అండగా ఉండాలని లీగల్ సెల్ ప్రతినిధులకు మాజీ పార్లమెంట్ సభ్యుడు, కొనకళ్ల నారాయణ రావు సూచించారు.తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కమిటీ లోకి నియమితులైన లీగల్ సెల్ ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం పార్లమెంటు అధ్యక్షుడు, మాజీ పార్లమెంట్ సభ్యుడు, కొనకళ్ల నారాయణరావు కు కృతజ్ఞతలు తెలియజేసి, సత్కరించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, లంకె వెంకటేశ్వరరావు, లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, పుప్పాల ప్రసాద్, లీగల్ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ఎండి సులేమాన్, టీడిపి లీగల్ సెల్ మచిలీపట్నం పార్లమెంటు అధ్యక్షుడు, మాదివాడ వెంకట నరసింహారావు, టీడిపి మచిలీపట్నం పార్లమెంట్ ప్రచార కార్యదర్శి, పి.వి. ఫణి కుమార్, టీడిపి నాయకుడు, వై. సీతారామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల బాధ్యత ప్రభుత్వాలదే



చీరాల, జూన్ 10, ప్రజాపాలన : వయోవృద్ధుల సమస్యల పరిష్కారబాధ్యత ప్రభుత్వానిదే అని,తక్షణమే కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు సంబం ధిత ఉత్తర్వులు జారీ చేయాలని, ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గం డిమాండ్ చేసింది. చీరాల అంబేద్కర్ భవన్లో, అసోసియేషన్ చీరాలశాఖ ఆధ్వర్యంలో, జరిగిన అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గసమావేశానికి, రాష్ట్రశాఖ అధ్యక్షులు నారాయణ మూర్తి అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా చీరాల మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు హాజరై,వృద్ధుల సంక్షేమంకోసం మున్సిపాలిటీ అన్ని విధాలుగా సహకరిస్తామని హామీ ఇచ్చారు. వృద్ధులకు రైలు బస్సు ప్రయాణాలు 50 శాతం రాయితీ అమలు చేయాలని, నివారణకు, ఆస్తుల పరిరక్షణకు, సమగ్రచట్టాలు చేయాలని, అలాగే సీనియర్ సిటిజన్ సమస్యల కు సంబంధించి పలు అంశాలపై సమీ క్షించారు. అసోసియేషన్ భవిష్యత్ కార్యాచరణ ప్రకటించారు. సామాజిక సేవాకార్యక్రమాల్లో ఎల్లవేళలాముందుండే శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ యం.డి.డాక్టర్ తాడివల స దేవరాజును,ఆయా రంగాలలో విశిష్టసేవలు అందించిన ప్రముఖులను, రాష్ట్ర కార్యవర్గసభ్యులను, వివిధ జిల్లాల ప్రతినిధులను, దాతలను ఘనంగా సత్కరించారు.సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామచంద్ర రావు, కోశాధికారి ఎ.రాజేంద్ర, పరమేశ్వర రెడ్డి, రావుల బాపయ్య, చీరాలశాఖ ప్రతినిధులు హరిహర రావు, యలమందారెడ్డి, రామారావు, కట్టా వినయ్‌కుమార్,ఎ.నాగవీరభద్రాచారి, దశరధ రామయ్య, బత్తుల బ్రహ్మారెడ్డి, డా.బీరం సుందరరావు, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆయా జిల్లాల ప్రతినిధులు హాజరయ్యారు.

## వినుకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ కమిటీని ప్రకటించిన నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ జీ.వి.ఆంజనేయులు




వినుకొండ జూన్ 10 (ప్రజాపాలన ప్రతినిధి):వినుకొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షునిగా నూజెండ్ల మండలం అప్పాపురం గ్రామా టిడిపి నాయకులు గర్నెపుడి ఈశ్వరయ్య అలాగేప్రధాన కార్యదర్శిగా ఈపూరు గ్రామము టిడిపి నాయకులు మీసాల ప్రసాద్ ని నియమించడం జరిగింది. కమిటీ లో ఉన్నటువంటి 18 మంది సభ్యులను జీ.వీ ఆంజనేయులు సన్మానించి వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేసి నియోజకవర్గ స్థాయిలో పార్టీని బలోపేతం కృషి చేయాలని తెలిపినారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దాసరి కోటేశ్వరరావు, రాష్ట్ర టిడిపి రైతు అధికార ప్రతినిధి పెమ్మసాని నాగేశ్వరరావు సీనియర్ నాయకులు నక్క వీరారెడ్డి ,పాలపోగు బాల గురవయ్య ,గుంజరి పున్నయ్య నియోజకవర్గ బీ.సీ.సెల్ అధ్యక్షుడు బత్తుల గోవిందరాజులు టిడిపి నాయకులు ,సోమేపల్లి బ్రహ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

## చురుగ్గా కొనసాగుతున్న సిపిఐ ఆఫీసు భవననిర్మాణ పనులు



పెనుగంచిప్రోలు జూన్ 10 ప్రజాపాలన ప్రతినిధిమం డల కేంద్ర మైన పెనుగంచిప్రోలులో కర్ల లింగయ్య క ళా భవన్ సిపిఐ కార్యాలయం మొదటి అంతస్తు స్లా బ్ మార్చి 7తేదీన పూర్తి కాగ రెండొవ స్లాబ్ పనులు శుక్రవారం10వ తేదీన పూర్తి చేయడం జరి గింది. ఆఫి సు శంకుస్తా పన జనవరి 7న సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు. జల్లి. విల్సన్ చేతుల మీదుగా జరిగిందని. భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు పొన్నం. నరసింహ రావు. ప్రధాన కార్యదర్శి. వల్లం కొండ. బ్రహ్మ %శీ%.శుక్ర వారం తెలిపారు.ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట ని యోజకవర్గం సిపిఐ కార్యదర్శి. ఇంటూరి. నాగేశ్వర రావు. మండల సిపిఐ కార్యదర్శి. కనక పూడి. బాబు రావు. గ్రామ సిపిఐ కార్యదర్శి. చాట్ల ల క్ష్మయ్య .”వి శాలాంధ్ర “ విలేఖరి. బోళ్ల. రవికుమార్ .ఇంటూరి. ప్రవీ ణ్ (7వార్డు మెంబర్ )జిల్లే పల్లి. జిన్నా. గుజర్ల పూడి. రాజు.వేల్పుల. కాంతయ్య. తదితరులు పాల్గొన్నారు. పొడుగు పెద్ద వెంకట స్వామి. జె. సి. బి. వితరణ తో శుక్రవారం కాం క్రీటు స్లాబ్ పనులు జరిగాయి.

## నూతన తాసిల్దార్ గా యం పాల్ పదవీ బాధ్యతలు స్వీకరణ



వత్సవాయి జూన్ 10 ప్రజాపాలన ప్రతినిధి:వత్స వాయి మండల తహశీల్దార్ గా యం.పాల్ పదవి బాధ్యతలు చేపట్టినారు,నూతన తహశీల్దార్ కు స్వా గతం పలికి అభినందనలు తెలిపిన రెవిన్యూ సిబ్బంది.

## ఉద్యోగుల బదిలీల్లో నిబంధనలు పాటించాలి


### పారదర్శకంగా నిర్వహించాలి - జాయింట్ కలెక్టర్



మచిలీపట్నం 10 , ప్రజాపాలన :ఉద్యోగుల బదిలీల్లో నిబంధనలు పాటించాలని, పారదర్శకంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టరు మహేష్ కుమార్ విరాల అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టరు శుక్రవారం వివిధశాఖల జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ఉద్యోగుల బదిలీలకు సంబంధించి ప్రభుత్వ మార్గదర్శకాలు వివరించారు. ఈ నెల 17 వరకు ఉద్యోగుల బదిలీలకు ప్రభుత్వం అకాశం కల్పించిందని, ఈ లోగా బదిలీల ప్రక్రియ పూర్తి చేయవలసి ఉంటుందన్నారు. 5 ఏళ్లు ఒకేచోట పని చేస్తున్న ఉద్యోగులను తప్పనిసరిగా బదిలీ చేయాలన్నారు. జిల్లాల విభజనలో ఆర్డర్ టు సర్వ్ ప్రాతిపదికన జిల్లాలు డివిజన్ల కార్యాలయాల్లో పని చేస్తున్న వివిధశాఖల ఉద్యోగులకు ఈ సాధారణ బది లీలనుండి మినహాయింపు ఇచ్చినట్లు తెలిపారు. రెవిన్యూ అధికారులకు పాత జోన్ల పరిధిలో బదిలీలు నిర్వహిస్తారని తెలిపారు.ఎలాంటి ఆరోపణలు, ఫిర్యాదులకు,తావులేకుండా ఎంతో పారదర్శకంగా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా బదిలీల ప్రక్రియ పూర్తి చేయాలని నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బదిలీల అనంతరం నివేదికలుసమర్పించాలన్నారు. డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# అనిల్ సినిమాలో బాలయ్య క్యారెక్ట్ ఇదేనా?




బోయపాటి శ్రీను డైరెక్షన్లో నందమూరి బాలకృష్ణ నటించిన హైవోల్టేజ్ యాక్షన్ ఎంటర్ టైనర్ 'అఖండ'. గత ఏడాది డిసెంబర్ లో విడుదలైన ఈ చిత్రం పేరుకు తగ్గట్టే అఖండ విజయాన్ని సాధించి బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించింది. గత కొంత కాలంగా సరైన హిట్ కోసం ఎదురుచూసిన బాలయ్యకు బంపర్ హిట్ ని అందించిన మళ్లీ ట్రాక్ లోకి తీసుకొచ్చింది. దీంతో రెట్టించిన ఉత్సాహంలో వున్న నందమూరి నటసింహం ప్రస్తుతం తన 107వ మూవీని చేస్తున్నారు. మైత్రీమూవీ మేకర్స్ అత్యంత భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ మూవీకి గోపీచంద్ మలినేని దర్శకత్వం వహిస్తున్నారు. రీసెంట్ గా 'క్రాక్' మూవీతో మళ్లీ ట్రాక్ లోకి వచ్చేసిన ఈ యువ దర్శకుడు బాలయ్య మూవీని హై వోల్టేజ్ యాక్షన్ డ్రామాగా తెరపైకి తీసుకొస్తున్నారు. శృతిహాసన్ హీరోయిన్ గా నటిస్తోంది. దునియా విజయ్ పవర్ఫుల్ విలన్ గా మలయాళ నటుడు దర్శకుడు లాల్ .. బాలయ్యకు సహాయకుడిగా నటిస్తుండగా కీలక పాత్రలో వరలక్ష్మీ శరత్ కుమార్ కనిపించబోతోంది. శుక్రవారం నందమూరి బాలకృష్ణ పుట్టిన రోజు సందర్భంగా ఈ మూవీకి సంబంధించిన టీజర్ ని ఫస్ట్ హంట్ పేరుతో రిలీజ్ చేశారు. 'భయం నా బయోడేటాలోనే లేదురా..' అంటూ బాలయ్యచెబుతున్న డైలాగ్ లు రోమాంచితంగా వున్నాయి. నెరిసిన గడ్డం.. కొత్త హెయిర్ స్టైల్.. భిన్నమైన ఆహార్యం.. పవర్ ఫుల్ సంభాషణలు.. హైవోల్టేజ్ పోరాట ఘట్టాలు సినిమాపై అంచనాల్ని పెంచేస్తున్నాయి. టీజర్ లో చూపించిన సీన్ లని చూస్తుంటే 'పులిచర్ల' నేపథ్యంలో సాగే యాక్షన్ ఎంటర్ టైనర్ గా కనిపిస్తోంది. ఇదిలా వుంటే ఈ మూవీ తరువాత కూడా బాలయ్య ఇదే తరహాలో హై వోల్టేజ్ యాక్షన్ మూవీ చేయబోతున్నాడు. 108 వ ప్రాజెక్ట్ గా పట్టాలెక్కనున్న ఈ మూవీని బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి తెరపైకి తీసుకురాబోతున్న విషయం తెలిసిందే. ఈ చిత్రంలోనూ నందమూరి బాలకృష్ణ 50 ఏళ్ల వయసున్న వ్యక్తిగా నెరిసిన మీసం గడ్డంతో సరికొత్త లుక్ లో కనిపించనున్నారట. సినిమాలో ఆయన పాత్ర కూడా పవర్ ఫుల్ గా వుంటుందని తెలిసింది. సినిమాలో బాలకృష్ణ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా సీఐ పాత్రలో కనిపించబోతున్నారని ఆయన పాత్రని అనిల్ రావిపూడి తీర్చి దిద్దిన తీరు ఆశ్చర్యాన్ని కలిగించడం ఖాయమని చెబుతున్నారు. కామెడీ సినిమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిని అనిల్ రావిపూడి తొలి సారి తన పంథాకు పూర్తి భిన్నంగా పవర్ ఫుల్ మాస్ మసాలా హై వోల్టేజ్ యాక్షన్ ఎంటర్ టైనర్ గా బాలయ్య సినిమాని చేయబోతున్నారని తెలుస్తోంది. ఇందులో ఆయనకు కూతురిగా 'పెళ్లిసంద%ణ%' ఫేమ్ శ్రీలీలా కనిపించనుందని ఇప్పటికే ఓ వార్త నెట్టింట హల్ చల్ చేస్తున్న విషయం తెలిసిందే. మరిన్ని వివరాలు త్వరలోనే దర్శకుడు అనిల్ రావిపూడి వెల్లడించనున్నారు.

## సత్యదేవ్ "గాడ్సే" ట్రైలర్ కి సూపర్ రెస్పాన్స్!




సత్యదేవ్ హీరోగా గోపి గణేష్ పట్టాభి దర్శకత్వం లో తెరకెక్కిన చిత్రం గాడ్సే. సీకే స్క్రీన్స్ బ్యానర్ పై సి. కళ్యాణ్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని జూన్ 17, 2022 న ప్రపంచ వ్యాప్తంగా భారీగా థియేటర్ల లో విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తుంది. విడుదల తేదీ దగ్గర పడుతుండటం తో ఇందుకు సంబంధించిన ప్రమోషన్స్ ను వేగవంతం చేయడం జరిగింది. అందులో భాగంగా చిత్ర యూనిట్ ట్రైలర్ ను విడుదల చేయడం జరిగింది. ఈ ట్రైలర్ కి ప్రేక్షకుల నుండి సూపర్ రెస్పాన్స్ వస్తోంది. అంతేకాక యూ ట్యూబ్ లో ఈ ట్రైలర్ కి 3 మిలియన్స్ కి పైగా వ్యూస్ రావడం విశేషం. ఐశ్వర్య లక్ష్మి, జియా శర్మ, బ్రహ్మాజీ, తనికెళ్ళ భరణి, నాగబాబు, సిజ్జు మీనన్, పృథ్వీ రాజ్, నోయెల్ సీన్, ప్రియదర్శి, చైతన్య కృష్ణ, పవన్ సంతోష్, గురు చరణ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి శాండీ అద్దంకి సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం ట్రైలర్ మరింత ఆసక్తి కరంగా ఉండటం తో సినిమా పై అంచనాలు నెలకొన్నాయి.

# కిరాణా కొట్టు వ్యాఖ్యలపై హీరో నాని వివరణ..!



ఆంధ్రప్రదేశ్ లో సినిమా టికెట్ ధరలను ఉద్దేశిస్తూ గతంలో టాలీవుడ్ హీరో నాని చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. 'శ్యామ్ సింగరాయ్' ప్రెస్ మీట్ లో నాని మాట్లాడుతూ.. ఏపీ ప్రభుత్వం టికెట్ ధరలు తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం సరైనది కాదని.. థియేటర్ కౌంటర్ కంటే పక్కనే ఉన్న కిరాణా షాప్ కౌంటర్ ఎక్కువగా ఉండటం కరెక్ట్ కాదని అన్నారు. దీంతో వైఎస్సార్సీపీ మద్దతుదారుల నుంచి నాని పెద్ద ఎత్తున వ్యతిరేకత ఎదుర్కోవాల్సిన పరిస్థితి వచ్చింది. బడ్డీ కొట్టుకు వచ్చిన కలెక్షన్స్ సినిమా వాళ్లకు రాకపోతే. వాళ్ళు కూడా బడ్డీ కొట్టులే పెట్టుకుంటారు కదా?' అంటూ నాని పై ఏపీ మంత్రులు ఫైర్ అయ్యారు. ఒకవేళ నిజంగా సినిమా హీరోకో డిస్ట్రిబ్యూటర్ - ఎగ్జిబిటర్ లకు.. బడ్డీ కొట్టుకు వచ్చే రెండు మూడు వేల ఆదాయం రాకపోతే అందరూ సినిమాలు వదిలేసి అవే పెడతారు కదా? అంటూ ఎదురుదాడి చేశారు. నాని వ్యాఖ్యలను అందరూ తప్పుగా అర్థం చేసుకున్నారు.. నాని చెప్పిన విషయం వేరు.. అది వెళ్లిన తీరు వేరంటూ దిల్ రాజు లాంటి పలువురు సినీ ప్రముఖులు మద్దతుగా కూడా నిలిచారు. అయినప్పటికీ నాని సినిమాకు ఇబ్బందులు తప్పలేదు. పవన్ కళ్యాణ్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలకు నాని సపోర్ట్ గా నిలవడం కూడా మరో కారణంగా నిలిచింది. ఈ నేపథ్యంలోనే 'శ్యామ్ సింగరాయ్' పాజిటివ్ టాక్ తెచ్చుకున్నప్పటికీ.. కాస్ట్ ఫెయిల్యూర్ గా మిగిలిందనే అభిప్రాయాలు ఉన్నాయి. వైఎస్సార్సీపీ సపోర్టర్స్ ఇప్పటికీ సోషల్ మీడియాలో నానీని టార్గెట్ చేస్తూ పోస్టులు పెట్టడం మనం గమనించవచ్చు. అయితే లేటెస్టుగా 'అంటే సుందరానికీ' ప్రమోషన్స్ లో తన వ్యాఖ్యల గురించి నాని వివరణ ఇచ్చాడు. సినిమా టికెట్ ధరలు మరీ తక్కువగా ఉన్నాయనే ఉద్దేశ్యంతోనే తాను అలా మాట్లాడానని.. ఇప్పుడు రేట్లు పెంచడం కూడా సమస్యే అని నాని అన్నారు. సోషల్ మీడియాలో ప్రచారం చేసినట్లు తాను కిరాణా కొట్టు వాళ్లను కించపరచలేదని.. ఒకప్పుడు హైదరాబాద్ లోని ఇమేజ్ హాస్పిటల్ పక్కన కిరాణా స్టోర్ లో పని చేశానని.. తనకు వాటి గురించి తెలుసని నాని పేర్కొన్నారు. "నేను చేసిన కామెంట్ చాలా మిస్ లీడ్ అయింది. నేను ఆ సందర్భంలో కరెక్ట్ గానే మాట్లాడినా.. దాన్ని ట్రోల్ చేస్తూ వేరే విధంగా ప్రచారం చేయడం వల్ల దాని మీనింగ్ మారిపోయింది. నేను ఒకటి చెప్తే.. చివరకు మ్యాటర్ మొత్తం మారిపోయేలా చేశారు" అని నాని తెలిపారు. దీనికి వివరణ ఇచ్చుకోవాల్సి రావడం ఒకరకమైన దరిద్రమని అన్నారు. "ఒక కిరాణా స్టోర్ లో మెయింటైనెన్స్ కోసం15 వేలు అయితే.. ఆదాయం 25 - 30 వేలు వస్తే యజమాని సర్వైవ్ అవుతాడు. అదే జీతాలు - కరెంట్ బిల్లులు - మెయింటనెన్స్ లక్షల్లో ఖర్చయ్యే థియేటర్ కౌంటర్ వద్ద.. కిరాణా కొట్టు కంటే తక్కువగా ఆదాయం వస్తే ఎలా సర్వైవ్ అవుతారు అన్నదే నా పాయింట్. ఇక్కడ ఎవరినీ తక్కువ చేయలేదు. దేనికదే గొప్ప. అదే వాళ్ళకి ఆధారం. ఈ మీనింగ్ ని అర్థం చేసుకోకుండా కామెంట్స్ చేసేవాళ్లకు ఏం చెప్తాం" అని నాని చెప్పుకొచ్చారు.

# 'ప్రిన్స్' - హ్యాట్రిక్ మోడ్ లో శివ కార్తికేయన్..!

డబ్బింగ్ సినిమాలతో తెలుగులోనూ క్రేజ్ ఏర్పరచుకున్న తమిళ హీరోలలో శివ కార్తికేయన్ ఒకరు. క్యారక్టర్ ఆర్టిస్టుగా సినీరంగ ప్రవేశం చేసిన శివ.. ఇప్పుడు హీరోగా సక్సెస్ ఫుల్ కెరీర్ ను కొనసాగిస్తున్నారు. 'రెమో' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యాడు. గతేడాది 'వరుణ్ డాక్టర్' తో సూపర్ హిట్ అందుకున్న వర్సటైల్ హీరో.. ఇటీవల 'డాన్' చిత్రంతో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు శివ కార్తికేయ స్ట్రెయిట్ తెలుగు సినిమాతో రాబోతున్నాడు. 'జాతి రత్నాలు' చిత్రంతో బ్లాక్ బస్టర్ సాధించిన డైరెక్టర్ అనుదీప్ కేవీ.. ప్రస్తుతం శివకార్తికేయన్ 20వ చిత్రాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. ఇది అనుదీప్ కి తమిళ్ డెబ్యూ కూడా. ఇందులో ఉక్రేనియన్ బ్యూటీ మరియా ర్యాబోషప్కా హీరోయిన్ గా నటిస్తోంది. చ%ాఖ% 20 చిత్రానికి "ప్రిన్స్" అనే టైటిల్ ను ఖరారు చేశారు. ఈ విషయాన్ని వెల్లడించిన మేకర్స్.. తాజాగా అనౌన్స్ మెంట్ పోస్టర్ ను రిలీజ్ చేశారు. ప్రిన్స్ తో ప్రిన్సెస్ అంటూ వదిలిన ఈ ఫొటోలో శివ కార్తికేయన్ - మారియా జీడీ మనోహరంగా ఉంది. 'వరుణ్ డాక్టర్' మరియు 'డాన్' వంటి బ్యాక్ టూ బ్యాక్ విజయవంతమైన చిత్రాలతో శివ కార్తికేయన్ ఇప్పటికే 100ం కోట్ల గ్రాస్ క్లబ్ లో చేరాడు. ఇప్పుడు "ప్రిన్స్" సినిమాతో హ్యాట్రిక్ బ్లాక్ బస్టర్ అందుకోడానికి రెడీ అవుతున్నాడు. విభిన్నమైన కాన్సెప్ట్ తో కామెడీ అండ్ రొమాంటిక్ ఎంటర్టైనర్ గా 'ప్రిన్స్' చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇది తెలుగు తమిళంలో రూపొందే ద్విభాషా చిత్రం. పాండిచ్చేరి - లండన్ నేపథ్యంలో కథ నడుస్తుందని తెలుస్తోంది సత్యరాజ్ ఈ సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్పి - సురేష్ ప్రొడక్షన్స్ మరియు శాంతి టాకీస్ సంస్థలు కలిసి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. నారాయణ్ దాస్ నారంగ్ - పుస్కూర్ రామ్ మోహన్ రావు మరియు సురేష్ బాబు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అరుణ్ విశ్వ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. మోస్ట్ వాంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ఎస్ థమన్ ఈ సినిమాకు సంగీతం సమకూరుస్తున్నారు. త్వరలో ఫస్ట్




సింగిల్ ను విడుదల చేయనున్నారు. మనోజ్ పరమహంస సినిమాటోగ్రఫీ అందించగా.. ప్రవీణ్ కేఎల్ ఎడిటింగ్ వర్క్ చేస్తున్నారు. నారాయణ రెడ్డి ఆర్ట్ డైరెక్టర్. వరుస విజయాలతో దూసుకుపోతున్న శివ కార్తికేయన్.. "ప్రిన్స్" సినిమాతో హిట్ అందుకొని సక్సెస్ ఫుల్ గా టాలీవుడ్ లో ఎంట్రీ ఇస్తారేమో చూడాలి.

# ఆ రూమర్లకు పవన్ తోనే చెక్ పెట్టించిన మైత్రీ!




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ రీ ఎంట్రీ తర్వాత వరుస సినిమాలను లైన్ లో పెట్టిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈయన చేతిలో ఉన్న ప్రాజెక్ట్స్ లో 'భవదీయుడు భగత్ సింగ్' ఒకటి. ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్ ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారు. గతంలో పవన్-హరీష్ శంకర్ కాంబోలో వచ్చిన 'గబ్బర్ సింగ్' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రభంజనాన్ని సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ నేపథ్యంలోనే వీరి తాజా చిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్పై నిర్మితం కానున్న ఈ చిత్రంలో బుట్టబొమ్మ పూజా హెగ్డే హీరోయిన్ గా నటించబోతోంది. అయితే ఈ ప్రాజెక్ట్ ను ప్రకటించి చాలా నెలలు అవుతోంది. ప్రీ ప్రొడక్షన్ పనులు ఇప్పటికే పూర్తి కావచ్చాయి. ఈ మూవీ ఎప్పుడెప్పుడు సెట్స్ కి వస్తుందా అని అభిమానులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు. కానీ ఆ తరుణం మాత్రం రావడం లేదు. అప్పుడు ఇప్పుడు అంటున్నారే తప్ప ఈ మూవీ పట్టాలెక్కడం లేదు. మరోవైపు పవన్ క్రిష్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న 'హరి హర వీరమల్లు'తో బిజీగా గడుపుతున్నాడు. దాంతో 'భవదీయుడు భగత్ సింగ్' ఈ ఏడాది కూడా ప్రారంభమయ్యే అవకాశాలు లేవని ఓవైపు ప్రచారం జరుగుతుంటే.. మరోవైపు ఈ సినిమా ఏకంగా ఆగిపోయిందంటూ పుకార్లు పుట్టుకొస్తున్నాయి. దీంతో ఏది నిజమో తెలియక అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మైత్రీ వారు ఆ రూమర్లకు పవన్ తోనే చెక్ పెట్టించారు. తాజాగా పవన్ కళ్యాణ్ న్యాచురల్ స్టార్ నాని కోసం 'అంటే.. సుందరానికీ!' ప్రీ రిలీజ్ ఈవెంట్ లో స్పెషల్ గెస్ట్ గా పాల్గొన్నారు. ఈ ఈవెంట్ లో పవన్ మాట్లాడుతూ.. 'నాని నటుడిగానే కాకుండా తన వ్యక్తిత్వం కూడా నాకు ఎంతో ఇష్టం. నాని బలంగా నిలబడగల వ్యక్తి. ఆయన భారీ విజయాలు సాధించాలని మనసారా కోరుకుంటున్నాను. డైరెక్టర్ వివేక్ ఆత్రేయ ఈ సినిమాను అద్భుతంగా తెరకెక్కించారు. ఈ సినిమాలో నటించిన అందరికీ అభినందనలు. ఈ సినిమా ఘన విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నాను' అని పేర్కొన్న ఆయన చివరగా 'నేను త్వరలోనే మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో హరీష్ శంకర్ దర్శకత్వంలో భవదీయుడు భగత్ సింగ్లో నటించబోతున్నాను' అంటూ చెప్పుకొచ్చారు. మొత్తానికి స్వయంగా పవన్ తమ సినిమా ఆగలేదని పరోక్షంగా చెప్పడంతో.. ఆయన ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు.

# స్ట్రీమింగ్ కి వచ్చేసిన శివ కార్తికేయన్ "డాన్"



శివ కార్తికేయన్ హీరోగా సిబీ చక్రవర్తి దర్శకత్వం లో తెరకెక్కిన కామెడీ ఎంటర్టైనర్ డాన్. లైకా ప్రొడక్షన్స్ మరియు శివ కార్తికేయన్ ప్రొడక్షన్స్ పతాకాల పై ఈ చిత్రాన్ని నిర్మించడం జరిగింది. ఈ చిత్రం థియేటర్ల లో విడుదల అయ్యి ప్రేక్షకులను, అభిమానులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ చిత్రం ఇప్పుడు డిజిటల్ ప్రేక్షకులను అలరించడానికి సిద్ధం అయ్యింది. ఈ చిత్రం నేటి నుండి నెట్ ఫ్లిక్స్ లో అందుబాటులో ఉండనుంది. తెలుగు, తమిళ, మలయాళ మరియు కన్నడ భాషల్లో ఈ చిత్రం స్ట్రీమ్ అవుతోంది. ఈ చిత్రం లో ప్రియాంక అరుల్ మోహన్ హీరోయిన్ గా నటించగా, ఎస్. జే సూర్య, సముద్ర ఖని, సూరి లు కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రానికి అనిరుద్ రవి చందర్ సంగీతం అందించారు.

PAY BACK TO SOCIETY SNEHA CLUB
స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్
కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం
కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల
కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com